నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
శుక్రవారం
19 జులై 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల



వసతులు కల్పించి..

# పేదల ఆకలి తీర్చేలా

**ఆగస్టు 15 నుంచి 'అన్నా క్యాంటీన్లు' పున:ప్రారంభం**

**పోతురాజు కాలువ పనులను పూర్తి చేస్తాం**

**సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు**

**ఒంగోలులో పర్యటించిన మంత్రి పొంగూరు నారాయణ, దామచర్ల**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నిరుపేదలకు అతి తక్కువ ధరకే భోజనాన్ని అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 15 నుంచి అన్నా క్యాంటిన్ లను తిరిగి ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభి వృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. గురువారం రాత్రి మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావుతో కలసి ఒంగోలులోని అన్నా క్యాంటిన్‌లను, పోతురాజు కాలువను పరిశీలించారు. ఈ సంధర్భంగా మంత్రి డాక్టర్ నారాయణ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2019 సంవత్సరం ముందు రాష్ట్రంలో 203 అన్నా క్యాంటిన్ లను మంజూరు చేయగా, 183 పనిచేయడం జరిగిందన్నారు. ఈ అన్నా క్యాంటిన్ల ద్వారా పేద ప్రజలకు కేవలం 5 రూపాయలకే నాణ్యమైన భోజనం అందించడం జరిగిందన్నారు. సుమారు 2.25 లక్షల మంది పేద ప్రజలకు ఈ అన్నా క్యాంటిన్‌ల ద్వారా భోజనం ఆనాడు అందించండం

మిగతా 3లో





ప్రకాశం భవన్‌లో జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాల్‌కృష్ణతో కలిసి ఒంగోలు నగరంలోని అన్నవరప్పాడు గుడిసె సంఘాల వారి సమస్యలపై ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, ముఖ్య నేతలు చర్చించిన వారిలో ఉన్నారు.





మొహర్రం సందర్భంగా నెల్లూరులోని బారా షాహిద్ దర్గాలో జరుగుతున్న రొట్టెల పండుగలో పాల్గొని ప్రార్థనలు చేసిన ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి.

**ఆక్వా పార్కు కోసం భూమిని పరిశీలించిన కలెక్టర్ వెంకటమురళి**



4 లో...

**ప్రజలకు మెరుగైన సేవలందించాలి: కలెక్టర్ తమీమ్ అన్సారియా**



3 లో...




# వైసిపి దాడులు, దౌర్జన్యాలపై చర్యలు తీసుకోవాలి

**ఖాళీ పోస్టులు భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలి**

**నూతన ఎస్పీని కలసిన దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్‌లు**

దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో గత ఎన్నికలలో వైసిపి ఏకపక్ష దాడులు, దౌర్జన్యాలు, పెండింగ్ కేసులపై చర్యలు తీసుకోవాలని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి జిల్లా ఎస్‌పిని కోరారు. ప్రకాశం జిల్లా నూతన ఎస్‌పిగా ఎ.ఆర్.దామోదర్ బాధ్యతలు చేపట్టారు. ఆయనను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్పీ దామోదర్‌తో ఒంగోలు ఎస్పీ బంగ్లాలో గురువారం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు భేటీ అయ్యారు. దర్శి నియోజకవర్గంలో

మిగతా 3లో



## రుక్మిణి సమేత శ్రీ గోపాలకృష్ణ కళ్యాణ మహోత్సవం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: భావపురి పట్టణ పురోహిత సంఘము ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జరిపే కార్యక్రమంలో భాగంగా రుక్మిణి సత్యభామ సమేత శ్రీ గోపాల కృష్ణ స్వామి వారి కళ్యాణ మహోత్సవమును శ్రీకృష్ణ మందిరం రైలుపేట నందు శాస్త్రవుత్తంగా ఘనంగా నిర్వహించారు. పాడి పంటలు, సకాలంలో వర్షాలు పడా లని స్వామివారిని కోరుకున్నారు. భక్తులు విశేషంగా పాల్గొన్నారు అనంతరం తీర్థ ప్రసాద వినియోగం జరిగినది.ఈ కార్యక్రమంలో భావపురి పట్టణ పురోహిత సంఘం గౌరవాధ్యక్షులు మేడూరి శ్రీరా మ్మూర్తి, అధ్యక్షులు భువనగిరి వెంకట శాస్త్రి, కార్యదర్శి వల్లూరి ప్రసాదశర్మ, కోశాధికారి భీమ సురేష్, కూచిభట్ల శివ నాగ మాణిక్యం, భక్తులు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మెల్యే తో పాలన మారిందంటున్న ప్రజలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం శృంగారపురం లో ఎప్పటినుంచో మురుగునీరు సరియైన పారుదల లేక ఇబ్బందికరంగా ఉన్న మురుగు కాలవను బాపట్ల నియోజకవర్గ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆదేశానుసారం బాపట్ల మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ నజీర్ మురుగు కాలువ పూడికతీత పనులను తానే స్వయంగా పర్యవేక్షించి పూడికతీతను యంత్రము ద్వారా తీయిస్తూ మురుగునీరు పారుదల అయ్యేవిధంగా చేయడం జరిగింది. దీని పట్ల స్థానిక ప్రజలు మాట్లాడుతూ గడచిన ఐదు సంవత్సరాలలో ఎన్నిసార్లు మున్సిపాలిటీ వారికి చెప్పిన, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన సక్రమమైన పనులు చేపించలేదని ఇప్పటి ఎమ్మెల్యే నరేంద్ర వర్మకు తెలుపగా యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలుపెట్టారని నరేంద్ర వర్మ వచ్చాడు మార్పు వచ్చిందంటూ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రోక్లైనర్ బోల్తా పడి డ్రైవర్ కి గాయం





బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు బాపట్ల పట్టణం లోని మరుగు నీరు ప్రవహించే త్రవ్వకాలువ లోని మురుగు, పిచ్చి గడ్డి, గుర్రపు డెక్క, వ్యర్థాలు తొలగించే కాంట్రాక్ట్ బాపట్ల పురపాలక సంఘం వారు స్థానిక కాంట్రాక్టర్ గుమ్మడి ఒప్పందం చేసుకొని పనులు నిర్వహిస్తున్న క్రమంలో బాపట్ల శివారు మచ్చవారిపాలెం గ్రామం దగ్గర ప్రోక్లనర్ వాహనం కాలువలోని మురుగు తీస్తున్న సమయంలో అదుపు తప్పి బోల్తాపడటంతో పిడుగురాళ్ల పట్టణానికి చెందిన డ్రైవర్ తురక అంజి (23) చేతికి గాయమైన కారణంగా పురపాలకు ఉద్యోగస్తులు బాపట్ల ఏరియా వైద్యశాల కు తరలించారు. డ్రైవర్ చేతి గాయానికి 12 కుట్లు పడినట్లు తెలిపారు. డ్రైవర్ని వివరణ కోరగా నా తప్పిదం వల్లే ప్రమాదం జరిగింది ఓనర్ పై ఎటువంటి పోలీస్ కంప్లైంట్ ఇవ్వనని నేటి దిన పత్రిక సూర్య ప్రతినిధికి వెల్లడించారు.

# హెల్మెట్ వినియోగం తప్పనిసరి అంటున్న న్యాయశాఖ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఉరుకులు పరుగులు జీవితంలో వేగానికి ఉన్న ప్రాధాన్యత భద్రతకు ఇవ్వకపోవడంతో భారీ మూల్యం చెల్లించక తప్పడం లేదు చిన్న పార్టీ నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. హెల్మెట్ వినియోగం తప్పనిసరి అంటు తెలియజేశారు కేపీ బాలాజీ చైర్మన్ మండల న్యాయ సేవాధికారి సంస్థ, ఆరవ జిల్లా జడ్జి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు వారి ఆదేశాల మేరకు 18/7/2024న మండల న్యాయ సేవాధికార సంస్థ, బాపట్ల వారి ఆధ్వర్యంలో హెల్మెట్ వినియోగం గురించి వన్ కే వాక్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ వన్ కే వాక్ ర్యాలీ సూర్యలంక రోడ్ లో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయం నుండి ప్రారంభం అయ్యి గడియారం స్తంభం రోడ్డు నుంచి మున్సిపల్ ఆఫీస్ వరకు నిర్వహించడం జరిగింది. కె.పి బాలాజీ, చైర్మన్, మండల న్యాయ సేవాధికార సంస్థ, ఆరవ జిల్లా జడ్జి, బాపట్ల వారు మాట్లాడుతూ హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమన్నారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడిపేవారు హెల్మెట్ ధరించాలని సూచించారు. మోటార్ వాహనాల వలన జరిగే ప్రమాదాల్లో దాదాపు హెల్మెట్ లేని కారణాలు మరణాలు సంభవిస్తున్నాయని, ఈ మరణాలను నివారించడానికి హెల్మెట్ వాడకం ఉపయోగపడుతుందని తెలిపారు. అదేవిధంగా ద్విచక్ర వాహనం ఇన్సూరెన్స్ లేకపోవడం వలన ప్రమాదాలలో మరణించిన వారికి నష్టపరిహారం అందటం లేదని తెలిపారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండని పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులకు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షు లు విన్నకోట సత్య ప్రసాద్ మాట్లాడుతూ ద్విచక్ర వాహ నదారులు హెల్మెట్ కచ్చితంగా పెట్టుకోవాలని మోటా ర్ వాహనాల చట్టం 1998 లోని 129,177 సెక్షన్లు చెబుతున్నాయి దీని ప్రకారం ఎవరైనా హెల్మెట్ ధరిం చకపోతే జరిమానా విధించే అవకాశాలు ఉన్నాయని పదే పదే వాహనదారులు హెల్మెట్ లేకుండా జరిమా నాలు పడుతుంటే డ్రైవింగ్ లైసెన్స్ శాశ్వతంగా రద్దు చేసే అవకాశం ఉంటుందని. యువత హెల్మెట్ పెట్టు కోవడాన్ని నామోషీగా ఫీల్ అవుతూ రోడ్లు ప్రమాదాలకు గురై తమ నిండు ప్రాణాన్ని బలి చేసు కుంటున్నారు అని అన్నారు.ఈ వన్ కే వాక్ ర్యాలీలో జీ వాణి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్, జి రుక్మిణి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, ఆర్ సురేష్ డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫసర్, బాపట్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉప్పు శ్రీనివా సులు, బాపట్ల ట్రాఫిక్ పోలీసు వారు, న్యాయ వాదు లు, పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు







బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నుంచి అయోధ్య యాత్ర పులి శ్రీనివాసరావు మాజీ కౌన్సిలర్, మంగళ పూరి శ్రీనివాసరావు బాపట్ల పట్టణం నుండి అయోధ్య వరకు బైక్ యాత్రగా బయలుదేరగా వారికి సంఘీభావం తెయజేసి యాత్ర ప్రారంభించిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**చావలి రామయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే**

బాపట్ల మండలం పూండ్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు చావలి రామయ్య అనారోగ్యంతో కన్నుమూశారు. గురువారం జరిగిన పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. తెలుగుదేశం పార్టీ జనసేన, బీజేపీ, నాయకులు, కార్యకర్తలు తదితరులు.

**వివాహ వేడుకలో పాల్గొన్న బాపట్ల ఎమ్మెల్యే**

బాపట్ల పట్టణం సూర్యకాళి ఫంక్షన్ హాల్లో మర్రిపూడి గ్రామస్తులు దేవరపల్లి హరిబాబు కుమారుడు సతీష్ - నాగవర్ధిని వివాహ మహోత్సవం సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలుగుదేశం, జనసేన, బీజేపీ, నాయకులు.

## తగ్గింపురేట్లతో బియ్యం,కందిపప్పు కౌంటర్



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం పేద మధ్యతరగతి నిరుపేద వర్గాల వారికి అందుబాటులో ఉండే విధం గా తక్కువ రేట్లతో నాణ్యమైన సరుకులు పంపిణీకి రంగం సిద్ధం చేసిందని వేమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు,భట్టిప్రోలు గ్రామ పంచా యతీ వార్డు సభ్యులు బట్టు మల్లికార్జునరావు అన్నారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయం సమీపంలో ఆంధ్రప్ర దేశ్ ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో బియ్యం, కందిపప్పు సేల్ ప్రత్యేక కౌంటర్ డిపోను మల్లికార్జునరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా మల్లికార్జునరావు మాట్లాడుతూ ఫైన్ రకం స్టీమ్ బియ్యం కిలో రూ 55.85 లు ఉండగా,రూ ప్రభుత్వం రూ49 లకే అందిస్తున్నదన్నారు. ఫైన్ రకం ముడి బియ్యం రూ 52.40లు ఉండగా రూ 48 లకే లబ్ధిదారులకు అందిస్తుందన్నారు. అదేవిధంగా దేశవాళీ కంది పప్పు రూ 181లు ఉండగా రూ 160 లకే అందిం చనున్నట్లు మల్లికార్జునరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమ ంలో సివిల్ సప్లై డిటి రవీంద్ర,భట్టిప్రోలు డిప్యూటీ తహసీల్దారు శ్రీనివాసరావు,ఆర్ ఐ పి శివరా మకృష్ణ. తెలుగుదేశం పార్టీ మండల మాజీ కన్వీనర్ యర్రంశెట్టి కరుణ శ్రీనివాస రావు, మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ కనపర్తి సుందరరావు,వీఆర్వో అంబటి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# పట్నంలో వణుకు పుట్టిస్తున్న వీధి కుక్కలు

- రేపల్లె పట్టణంలో యదేచ్ఛగాకుక్కల స్వైర విహారం
- హైకోర్టు సూచనల మేరకు మున్సిపల్ అధికారులు స్పందించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణంలో మండల పరిధిలో కుక్కలు విచ్చలవిడిగా స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు .రేపల్లె పట్టణంలోని పలు వీధులలో ముఖ్యంగా పాఠశాలల సమీపంలో కుక్కలు గుంపులు, గుంపులుగా తిరుగుతూ ప్రజలను, చిన్నారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి ఎక్కడ తమను కుక్కలు కరుస్తాయోనని ప్రజలు రోడ్లమీదకు వచ్చేందుకు భయపడుతున్నారు. జాతీయ రహదారి గ్రామాల్లోని అంతర్గత రహదారుల్లో వెళ్లే ద్విచక్ర వాహనదారు లను, పాదచారులను, కుక్కలు వెంటపడుతున్నాయి. దీంతో వారు భయభ్రాంతులకు గురవుతున్నారు. కుక్కలు ఎక్కడ తమను కరుస్తాయోనని భయంతో వాహనదారులు తమ వాహనాల పై నుంచి అదుపుతప్పి కింద పడుతున్నారు. మరి ముఖ్యంగా రేపల్లె పట్టణంలోని ప్రైవేటు, ప్రభుత్వ, విద్యాసంస్థల వీధులలో కుక్కలు యదేచ్ఛగా స్వైర విహారం చేస్తూ ఉన్నాయి. ఇటీవల పట్నంలోని 25 26 వార్డుల్లో సుమారు పది మంది చిన్నారులను కుక్కలు కరిచి గాయపరిచిన సంఘటనలు ఉన్నాయి .పట్నంలో కుక్కల బెడ దను నియంత్రించాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యవర్గ సభ్యులు విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు (బాబు), పట్టణాభివృద్ధి సంఘం కార్యదర్శి సివి మోహన్ రావు, పద్మశాలియ గ్రాడ్యుయేషన్ రాష్ట్ర కన్వీనర్ సీనియర్ జర్నలిస్ట్ ఆర్ శ్రీనివాసరావు, లు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. వీధులలో కుక్కలు స్వైర విహారంతో పలు విద్యాసంస్థల కు వెళ్లే విద్యార్థులు కుక్కలు కరిస్తాయేమోనని భయభ్రాంతులకు గురి అవుతూ ఉన్నారు .ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వీధులలో యదేచ్ఛగా తిరుగుతున్న కుక్కల నుంచి ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.

## గ్రేడ్ పాయింట్లు సాధించేందుకు మెటీరియల్ దోహదం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల కోసం,నిష్ణాతులైన వారు రూపొందించిన మెటీరియల్ విద్యా వ్యవస్థలో ఎంతగానో ఉపయోగపడుతుందని ఫోరం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుర్రం మురళీమోహన్ అన్నారు.గురువారం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కోసంఆంధ్రప్రదేశ్ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం తరపున మన రాష్ట్రంలోని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల కోసం మరియు విద్యార్థుల కోసం నిష్ణాతులైన ఎస్ఆర్పి,డిఆర్పి టెస్ట్ బుక్ రైటర్ లచె రూపొందించబడిన మెటీరియల్ ను రాష్ట్ర పరీక్షా విభాగం సంచాలకులు డి దేవానంద్ రెడ్డి చేతులమీదుగా విజయవాడలో ఆవిష్కరించడం జరిగిందన్నారు. మురళీమోహన్ మాట్లాడుతూ " సాంఘిక శాస్త్రంలో 10 కి 10 గ్రేడ్ పాయింట్లు సాధిం చడానికి ఈ మెటీరియల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఉపాధ్యక్షులు కె రాజేశ్వరరావు,జాకబ్ తదితరులున్నారు.





# ప్రజలకు మెరుగైన సేవలందించాలి

## సచివాలయ ఉద్యోగులు బాధ్యతతో పని చేయాలి

## యరజర్లలో కలెక్టర్ అన్సారియా విస్తృత పర్యటన

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజలకు నిత్యం అందు బాటులో వుండి, ప్రజలు సంతృప్తి చెందేలా మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా గ్రామ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఒంగోలు మండలం, యరజర్ల గ్రామంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా విస్తృతంగా పర్యటించారు. తొలుత యరజర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి, కేంద్రం నిర్వహణ తదితర వివరా లను పంచాయాతీ అధికారులను అడిగి తెలుసు కున్నారు. 2022సంవత్సరంలో ఈ కేంద్రం ఏర్పాటు కావడం జరిగిందని, గ్రామంలోని నివాస ప్రాంతాల నుండి చెత్తను సేకరించి తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి వర్మి కంపోస్టును తయారు చేయడం జరుగుతుందని, తయారైన వర్మి కంపోస్టును కిలో పది రూపాయలకు అమ్మ డం జరుగుతుందని పంచాయతీ అధికారులు, కలెక్టర్‌కు వివరించారు.

**గ్రామ సచివాలయం తనిఖీ**

అనంతరం జిల్లా కలెక్టర్ గ్రామంలోని గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా గ్రామ సచివాలయ నిర్వహణకు సంబంధించిన వివిధ విభాగాలకు సంబంధించిన రిజిష్టర్లు, సిబ్బంది అటెండెన్స్, వర్క్స్ ఎస్టిమేషన్ రిజిస్టర్, తనిఖీ రిజిష్టరు, జనన, మరణాల నమోదు రిజిస్టర్, నగదు నిర్వహణకు సంబంధించి రిజిస్టర్ తదితర రికార్డులను, రిజిస్టర్స్‌ను పరిశీలించారు. అనంతరం గ్రామంలోని వాటర్ ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను పరిశీలించారు.

**అంగన్‌వాడీ కేంద్రం సందర్శన**

అనంతరం జిల్లా కలెక్టర్, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు సంబంధించిన వివరాల రిజిస్టర్స్ ను ఆన్ లైన్ నమోదు వివరాలను పరిశీలించారు. పిల్లల బరువుకు సంబంధించి వివరాలు రిజిస్టర్స్‌లో సక్రమంగా నమోదు చేయ కపోవడం పట్ల జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ రిజిస్టర్స్ నిర్వహణ కచ్చితంగా వుండాలన్నారు.

**జడ్పీ పాఠశాల ఆకస్మిక తనిఖీ**

తదుపరి జిల్లా కలెక్టర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా మధ్యాహ్న భోజన పధకాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి, భోజనాన్ని తిని రుచి చూశారు. విద్యార్థుల హాజరు ఆన్ లైన్ నమోదు విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఈ సంధర్భంగా ఉపాధ్యా తయులను ఆదేశించారు. కలెక్టర్ వెంట గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ అధికారి, డిపిఓ ఉషారాణి, ఈఓపిఆర్డి రమణమ్మ, తహశీల్దార్ సుజన కుమార్, ఎంపిడిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వసతులు కల్పించి.. పేదల ఆకలి తీర్చేలా




**మొదటి పేజీ తరువాయి** జరిగిందని మంత్రి తెలిపారు. పేద వారు భోజనం చేసే ప్రదేశం, పరిసరాలు శుభ్రంగా వుండేలా అన్నీ చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఆగష్టు 15వ తేదీ నుండి అన్నా క్యాంటిన్‌లను తిరిగి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వర్షాల సీజన్ ప్రారంభమైనందున కొన్ని మునిసిపా లిటీల్లో కలుషిత నీరు వలన డెంగ్యూ, డయేరియా వంటి వ్యాధులు వస్తున్నట్లు వార్తలు వస్తున్న నేపధ్యంలో ప్రస్తుత సీజన్‌లో ఎటు వంటి వ్యాధులు ప్రభలకుండా ఉండేందుకై రాష్ట్రంలోని 106 మున్సిపాల్టీలు, 17 మున్సిఫల్ కార్పొరేషన్ల కమిషనర్లతో నేడు వీడియో కాన్ఫ రెన్సు నిర్వహించి పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 106 మున్సిపాలిటీల్లో డ్రైన్ల పూడికతీత పనులకు రూ.50 కోట్లను ప్రభుత్వం విడుదల చేసినట్లు మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.

వచ్చే పది రోజుల్లో అన్ని డ్రైన్లలో వందశాతం పూడికతీత పనులు పూర్తి చేయాలని మున్సిఫల్ కమిషనర్లను ఆదేశించినట్లు తెలి పారు. మునిసిపాలిటీల్లో డ్రైన్ వాటర్‌ను శుద్ధి చేసేందుకు సీవరేజ్ ప్లాంట్స్ నిర్మాణానికి అవసరమగు స్థల సేకరణ నిమిత్తం 300కోట్ల రూపాయలు అవసరమని ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. పోతురాజు కాలువ పనులు పూర్తి చేస్తే ఒంగోలు నగరంలో సగం డ్రైనేజి సమస్య పరిష్కారం అవుతుందని స్థానిక శాసన సభ్యులు జనార్ధన్‌రావు తెలియచేయడం జరిగిందని, అందులో భాగంగా ఈ రోజు స్థానిక శాసన సభ్యులు జనార్ధన్ రావుతో కలసి పోతురాజు కాలువను పరిశీలించడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి విడతల వారీగా పోతురాజు కాలువ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఒంగోలు శాసన సభ్యులు దామాచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ పేదవారు ఆకలితో వుండకూడదన్న లక్ష్యంతో అన్న క్యాంటిన్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్వరలో ఒంగోలు నగరంలోని 4 ప్రదేశాలల్లో అధికారికం గా అన్నా క్యాంటిన్‌లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పోతురాజు కాలువ సమస్యను పురపాలక శాఖ మంత్రికి దృష్టికి తీసుకెళ్లి, ఈ రోజు స్వయంగా మంత్రికి పోతురాజు కాలువను చూపించడం జరిగిందని తెలిపారు. మంత్రి వెంట ఒంగోలు మున్సిపల్ కమీషనర్ జస్వంత్‌రావు, కార్పొరేటర్లు, మునిసిపల్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి దాడులు, దౌర్జన్యాలపై చర్యలు తీసుకోవాలి



**మొదటి పేజీ తరువాయి** శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. గత ఎన్నికల్లో వైసిపి ఏకపక్ష దాడులు దౌర్జన్యాలపై ఉన్న పెండింగ్ కేసులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా దర్శిలో సామాన్య ప్రజానీకానికి ప్రశాంతమైన జీవితం ఉండేవిధంగా లా అండ్ ఆర్డర్ ఉండాలని అందుకు పోలీస్ సిబ్బంది సహకారం అందించాలని కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలోని పోలీస్ సిబ్బంది నియామకాలపై కూడా ఎస్పీతో సుదీర్ఘంగా చర్చించారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆమె కోరారు. డాక్టర్ లక్ష్మీ కోరిన వివిధ అంశాలపై ఎస్పీ దామోదర్ సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పరంగా మీకు సంపూర్ణ సహకారం అందిస్తామని ఎస్పీ హామీ ఇచ్చినట్లు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. అదేవిధంగా ఎన్నికల సందర్భంలో జరిగిన దౌర్జన్యాలు దాడుల పెండింగ్ కేసులపై కూడా చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చినట్లు వివరించారు.

# జిల్లా నూతన ఎస్పీ దామోదర్‌ను కలిసిన రాయపాటి జగదీష్ బృందం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన దామోదర్‌ని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ కలిశారు. పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలన పటిష్ట చర్యలు చేపట్టాలని కోరారు. ఎస్పీని కలిసిన వారిలో విద్యార్థి జేఏసి రాష్ట్ర నాయకులు పెట్లూరి కార్తీక్, జిల్లా విద్యార్థి జేఏసీ నాయకులు కరుణాకర్, సూర్య, కృష్ణ, రాము, సాయి, శ్రీనివాస్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా నూతన ఎస్పీ దామోదర్‌ను కలిసిన బిల్లా చెన్నయ్య బృందం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన దామోదర్‌ను గురువారం మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య మర్యాదపూర్వంగా కలిశారు. పుష్ప గుచ్చం అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఎస్పీని కలిసిన వారిలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బత్తుల వెంకట్రావు, బత్తుల సుబ్బయ్య, అజయ్, యోహాన్, చిన్నబాబు, ఆనంద్, వెంకీ, మాల మహానాడు కార్యకర్తలు ఉన్నారు.

# జిల్లా ఎస్పీ దామోదర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సిఐ, ఎస్ఐ






పొదిలి, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీగా నూతన బాధ్యతలు చేపట్టిన దామోదర్‌ను సీఐ మల్లికార్జునరావు, ఎస్సై జి.కోటయ్యలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ఎస్పీ దామోదర్‌కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి:ఎస్ఐ

దర్శి మేజర్‌న్యూస్: వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ దరిస్తే ప్రమాదాలు నుండి బయట పడవచ్చునని ఎస్. ఐ సుమన్ కోరారు. దర్శి సీనియర్ సివిల్ జడ్జి ఆదేశాలు మేరకు న్యాయ సేవ దికరా సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తో గడియారస్థంభం సెంటర్ వద్ద ర్యాలీ నిర్వహించారు.ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే కొంత మేర ప్రమాదాలు తగ్గుతయని అన్నారు. ఈ కార్యక్రమం లో న్యాయ వాదులు బి. చెన్న కేశవులు, పరిటాల సురేష్, మనోహరమ్మా, పారా లీగల్ వాలంటీర్ నవీన్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఆక్వా పార్క్ కోసం భూమిని పరిశీలించిన కలెక్టర్ మురళి









నిజాంపట్నం, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి నిజాంపట్నం మండలంలోని దిండి నుండి కొత్తపాలెం సంజీవ్ నగర్ ప్రాంతాలను గురువారం సందర్శించారు. ఆక్వా పార్కు మరియు టూరిజం కోసం భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీరప్రాంత మత్స్యకారుల అభ్యున్నత కోసం ఆక్వా అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. అందుచేత అధికారులమంతా భూ సేకరణ వేగవంతం చేయటం జరుగుతుందన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఈ ప్రాంతమంతా అభివృద్ధి చెందేలా ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు కలెక్టర్ చెప్పారు. భూ సేకరణ చేపట్టి త్వరలో పనులు మొదలుపెట్టినట్లు ఆయన అన్నారు. సర్వేనెంబర్ 11-27లో 109,40 సెంట్లు ఆక్వా పార్క్ కోసం, 11-29 లో 50 ఎకరాలు టూరిజం కోసం,11-20 లో బంగాళాఖాతం పోరంబోకు మడ అడవి ఉన్నట్లు గుర్తించారు. అయితే వారు ఆక్వా పార్క్ కోసం గుర్తించిన భూములలో గత 20 సంవత్సరాల నుండి ఆ భూములను రొయ్యల చెరువులుగా మలచి ఆ గ్రామ రైతులు సాగు చేస్తున్నారు. అయితే మా స్వాధీనంలో ఉన్న భూములు ప్రభుత్వం తీసుకుంటే మేమంతా రోడ్డున పడాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . మాకు ప్రత్యన్యమయం చూపించాలని వారు రైతులు కోరుచున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాకతో రెవెన్యూ శాఖ మంత్రి అనగానిసత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ కలెక్టర్ కి పుష్పగుచ్చాలతో దృశ్యాలువాలతో సత్కరించారు. మరియు టిడిపి నాయకులు పంతాన్ని మురళీధర్ రావు, జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య బొమ్మిడి రామకృష్ణ, తాత ఏడుకొండలు, కేశన రామకృష్ణ నాయుడు నరసింహామూర్తి, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట ఆర్డిఓ ఎలా సారోన్, ఫిషరీస్ జెడి సురేష్ కుమార్, నగరం తాసిల్దార్ ఏ. శ్రీ శిల్ప, తిండి మాజీ సర్పంచ్ ఏమినేని వెంకటరమణ (బుల్లి బాబు), సంబంధిత అధికారులు, ఆక్వా రైతులు, గ్రామస్తులు ఉన్నారు.

## మంత్రి మనోహర్‌ను కలిసిన గరికపాటి



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్‌ని దర్శి జనసేన ఇంచార్జి గరికపాటి వెంకట్ గురువారం విజయవాడలో కలిశారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్‌ని దర్శి జనసేన ఇంచార్జి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక విషయాలను చర్చించారు. మనోహర్ మాట్లాడుతూ త్వరలో దర్శి వస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గరికపాటి వెంకట్‌తో పలువురు నాయకులు పాల్గొన్నారు. అనంతరం మనోహర్‌ను ఘనంగా సన్మానించారు.

## భూమిని పరిశీలించిన సబ్ కలెక్టర్ రాహుల్ మీనా



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఎడమకల్లు గ్రామ ఇలాకాలో ల్యాండ్ కన్వర్షన్ కోసం ఏర్పాటుచేసిన భూమిని గురువారం మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, స్థానిక తాసిల్దార్ మల్లికార్జున్ నాయుడుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సర్వేయర్ సిబ్బందితో భూమి పూర్వపరాలు, అర్ఎస్ ర్సార్లను పరిశీలించి, అలాగే ఎందు నిమిత్తమై ల్యాండ్ కన్వర్షన్‌కు దరఖాస్తు చేసుకున్నారో సంబంధిత వివరాల ను సిబ్బంది ని అడిగి తెలుసుకుని సర్వే నెంబర్ 81 భూమిని పరిశీలించడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక విఆర్వోలు, సర్వేయర్లు, భూ యజమానులు పాల్గొన్నారు.

## ఆర్థిక శాఖ మంత్రి కేశవ్‌ను కలిసిన గోపి



మార్టూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ని అమరావతి సచివాలయంలో తెలుగు యువత నాయకులు కాపూరి గోపి మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభకాంక్షలు తెలిపారు.

## మొహర్రం వేడుకల్లో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దొనకొండ, మేజర్‌న్యూస్: మొహరం పండుగ సందర్భంగా బుధవారం సాయంత్రం ఇండ్ల చెరు వు గ్రామంలో జరుగుతున్న పెద్ద సరిగెత్తు కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ కుల మతాల కతీతంగా హిందూ ముస్లిం సోదరులు కలిసి ఒక సాంప్రదాయకంగా జరుపుకునే పండుగల్లో ప్రధానమైనది పీర్ల పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగుల పాటి కోటేశ్వరరావు, గ్రామ టిడిపి నాయకులు, కార్య కర్తలు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజా ప్రతినిధులు బాధ్యతాయుతంగా ఉండాలి: ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఎం.డి.ఓ కార్యాలయంలో బాపట్ల మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో నరేంద్ర వర్మ మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికల వరకు పరిమితం అవ్వాలని నియోజకవర్గ, మండల, గ్రామస్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. మండలంలోని అన్ని హెూదాల అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజాసంక్షేమాన్ని కాంక్షిస్తూ ప్రజల అభివృద్ధికి దోహతపడాలన్నారు. మండల స్థాయి అధికారులు పలు అంశాలపై మాట్లాడారు వివిధ శాఖల అధికారులతో మండలంలో జరగాల్సిన అభివృద్ధి పనులపై నరేంద్ర వర్మ సమీక్ష నిర్వహించారు.గ్రామాలలో త్రాగు, సాగునీరు, విద్య, వైద్యం, విద్యుత్ సరఫరా, పారిశుధ్యం పై మరింత దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని లేకుంటే తమ గమ్యస్థానాలకు వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రావణ్ కుమార్, ఎం.డి.ఓ. విజయ్ శేఖర్, వివిధ శాఖల అధికారులు,పంచాయితీ సర్పం చులు ఎంపిటిసిలు, ఎం.ఈ ఓ.లు, తదితరులు పాల్గొ న్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: కీటక జనిత వ్యాధులు, నీటి కలుషిత వ్యాధులు నివారణపై వైద్య, ఆరోగ్య శాఖ, మున్సిపల్ అధికారులు, రూరల్ వాటర్ సప్లై డిపార్ట్మెంట్, ఇతర లైన్ డిపార్ట్మెంట్ లతో బాపట్ల జిల్లా కలెక్టర్, జిల్లా మ్యాజిస్ట్రేట్ జే. వెంకట మురళి ఆధ్వర్యంలో సమీక్షా సమావేశము నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో జిల్లా అధికారులు అందరికీ కీటక జనిత వ్యాధులైన డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, ఫైలేరియా, జపనీస్ ఎన్సెఫలైటిస్ (మెదడువాపు వ్యాధి) లాంటి వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, దాని కొరకు నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని, మురుగు కాల్వల లో లార్విసైడల్ ఆయిల్స్ స్ప్రే చేయాలని, నీటి నిల్వ కుంటలలో ఆయిల్ బాల్స్ విడుదల చేయాలని, గృహముల సముదాయాలలో అనవసరపు పాత్రలు ,తొట్లు రోళ్ళు తదితరాల్ని మూసి ఉంచాలని, తాగిన కొబ్బరి బొండాలు నాలుగు ముక్కలుగా చేసి నీరు నిల్వ ఉండకుండునట్లు చేయాలని, గృహములలోనికి దోమలు రాకుండా కిటికీలకు, వాకిళ్లకు నెట్లు అమర్చాలని, దోమతెరలు వాడాలని ఆ విధంగా ప్రజలలో అవగాహన కల్పిస్తూ కీటక జనిత వ్యాధులకు నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే నీటి కలుషిత వ్యాధులైన నీళ్ల విరోచనాలు,టైఫాయిడ్, కలరా, పచ్చకామెర్లు లాంటి వ్యాధులు రాకుండా త్రాగునీటి వనరులను శుద్ధి చేయాలని, అందుకొరకు క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులంతా అప్రమత్తంగా ఉండా లని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి. వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి, ఐసిడిఎస్ జిల్లా అధికారి, రూరల్ వాటర్ సప్లై అధికారి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ మార్షల్ లూథియారావ్ అంత్యక్రియలలో ఎమ్మెల్యే వేగేశన





పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలం పరిధిలోని అల్లూరు గ్రామానికి చెందిన అసెంబ్లీ మార్షల్ కె లుదియా రావు(39) విధి నిర్వహణలో గుండెపోటుతో బుధవారం హఠాన్మరణం చెందారు. విధుల్లో ఉన్న లూదియారావుకు ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మంగళగిరి ఎన్నారై ఆస్పత్రికితరలిస్తుండగా మృతి చెందినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.ఏపిఎస్పీ విభాగంలో చేరిన లుదియారావు గ్రేహ్యాండ్స్ ఏ ఆర్ లో విధులు నిర్వహిస్తూ అసెంబ్లీలో మార్షల్ గా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మృతుడికి భార్య మెస్సి గ్రేస్ ఇద్దరు పిల్లలు ఉన్నారు. లుదియారావు అంత్యక్రియలు గురువారం ఉదయం పోలీసు అధికార లాంచనాలతో ఆయన స్వగ్రామం అల్లూరులో నిర్వహించారు.ఈ అంత్యక్రియల కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ రాజు ఈ అంత్యక్రియలో పాల్గొని లూథియారావ్ పార్థివ దేహానికి నివాళులర్పించి అంత్యక్రియలలో పాల్గొన్నారు. అనం తరం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ లూదియారావు లేని లోటు వారి కుటుంబానికి ఎవరు తీర్చలేనిది అని అన్నారు.వారి కుటుం బానికి తెలుగుదేశం పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ అంతిమ యాత్ర లో తెలుగుదేశం పార్టీ ,జనసేన, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బండ్ల బాట వద్ద రైల్వే అండర్ పాస్ నిర్మించాలి



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణ సమీపంలో ఏర్పాటు చేస్తున్న నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్‌లో రైతులు కోసం రైల్వే అండర్ పాస్ నిర్మించాలని ఒంగోలు యంపి మాగుంట శ్రీనివాస రెడ్డిని రైతులు కోరారు. దర్శి టిడిపి నాయకులు, రెండో వార్డు కౌన్సిలర్ విసి రెడ్డి ఆధ్వర్యంలో కొత్త పాలెం గ్రామానికి చెందిన రైతులు యంపి మాగుంట శ్రీనివాస రెడ్డిని కలిశారు. గతంలో ఈ దారి గుండారైతులు నిత్యం రాకపోకలు కొనసాగిస్తుండే వారు అని యంపి దృష్టికి తీసుకు వెళ్లారు. స్పదించిన యంపి మాగుంట శ్రీనివాస రెడ్డి వెంటనే జాయింట్ కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కరించాలని కోరారు. జెసి వచ్చి పరిశీలించి సమస్య పరిష్కరిస్తారని హామీ ఇచ్చినట్లు యంపి రైతులకు తెలిపారు.

# దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరు ప్రేమతో వ్యవహరించాలి: ఎమ్మెల్యే ఇంటూరి







కందుకూరు, మేజర్‌న్యూస్: దివ్యాంగులపట్ల ప్రతి ఒక్కరూ ప్రేమతో వ్యవహరించాలని చేతనైనంత సాయం చేయాడంతో పాటు సంపాదనలో కొంత భాగాన్ని దివ్యాంగుల కోసం కేటాయించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. గురువారం సక్షమ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వివిధ రకాల పరికరాలను ఎమ్మెల్యే నాగేశ్వరరావు పంపిణీ చేశారు. కోవూరురోడ్డులో స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వపరంగా దివ్యాంగులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తాం అన్నారు. సక్షమ్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు వారిని అభినందించారు. నూతన ప్రభుత్వంలో దివ్యాంగుల పింఛన్ మొత్తాన్ని 3 నుంచి 6 వేల రూపాయలకు, శాశ్వత దివ్యాంగుల పింఛన్ 5 నుంచి 15 వేలకు పెంచినందుకు దివ్యాంగుల తరఫున ఎమ్మెల్యే నాగేశ్వరరావు దివ్యాంగులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా 8 మందికి - ఒక్కొక్కరికి 40 వేలు విలువచేసే బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్లు, ఐదుగురికి 10 వేలు విలువచేసే వీల్ చైర్లు, ఆరుగురికి వినికిడి యంత్రాలు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో సక్షమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చెన్నా రామాంజనేయులు, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు, హరిణి వైద్యశాల నిర్వాహకులు,ఆర్ఎస్ఎస్ ఖండ సంఘచాలక్ డాక్టర్ తన్నీరు మల్లికార్జున, స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.





## టిడిపి కోసం నిబద్ధతతో పనిచేసిన వ్యక్తి సుబ్బారావు

### - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు నాదెళ్ళ వెంకట సుబ్బారావు దశదినకర్మ కందుకూరు మండలం కోవూరులో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై సుబ్బారావు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, పార్టీ నేతలతో కలిసి కొద్దిసేపు మౌనం పాటించారు. సుబ్బారావు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నాదెళ్ల వెంకట సుబ్బారావు తెలుగుదేశం పార్టీ కోసం నిబద్ధతతో సేవ చేశారని గ్రామ, మండల, జిల్లా స్థాయిలో అనేక పదవులు చేపట్టి ప్రజల తరఫున పోరాడారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు కొనియాడారు. అలాంటి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, మాదాల లక్ష్మీనరసింహం, జనిగర్ల నాగరాజు, పార్టీ సీనియర్ నాయకులు, మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు హాజరై సుబ్బారావుకు ఘన నివాళులు అర్పించారు.



## నేరస్తుల కదలికల పై ప్రత్యేక నిఘా

### - విజిలెన్స్ సీఐ బీ టీ నాయక్

అద్దంకి, మేజర్‌న్యూస్: విద్యుత్ పరివర్తకాల పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘ ఏర్పాటు చేస్తున్నట్లు విజిలెన్స్ సిఐ బీటి నాయక్ అన్నారు. అద్దంకి డివిజన్ కార్యాలయం నందు డివిజన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో జరుగుతున్న పరివర్తకాల దొంగతనాల మీద సమీక్ష సమావేశం గురువారం నిర్వహించినారు. ఈ సమావేశంలో విజిలెన్స్ డిపార్ట్మెంట్ సిఐ బి టి నాయక్, అద్దంకి సర్కిల్స్ సీఐ కృష్ణయ్య, అద్దంకి ఎలక్ట్రికల్ ఏడిఈ టి సత్యనారాయణ, మరియు అద్దంకి ఎలక్ట్రికల్ ఏఈ ఆర్ శివ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ మధ్యకాలంలో జరిగిన పరివర్తకాల దొంగతనాలు సంబంధించి నేరస్తులను పట్టుకోవడానికి మరియు పాత నేరస్తుల కదలికల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దొంగతనాలు జరగకుండా అరికట్టేందుకు రెండు బృందాలుగా ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరంగా నిర్వహించటకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.

## కార్పొరేట్ తరహాలో ప్రభుత్వ వైద్యం అందిస్తాం

### ప్రభుత్వ వైద్యశాల ఆకస్మికంగా తనిఖీ చేసిన గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: అయిదేళ్ల అనారోగ్యానికి పూర్తిస్థాయిలో చికిత్స చేయడమే కూటమి ప్రభుత్వం ముందున్న తక్షణ కర్తవ్యమన్నారు. దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిఅన్నారు. దర్శిలోని ప్రభుత్వ వైద్యశాలను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అయిదేళ్ల పాటు జగన్ రెడ్డి మార్కు కనికట్టు కేటాయింపులు, మౌలిక తానే స్వయంగా తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. హాస్పిటల్‌లో ఎంతమంది డాక్టర్లు ఉన్నారో, ఓపి రిజిస్టార్, స్టాఫ్ రిజిస్టార్, పరిశీలించారు. నియోజకవర్గస్థాయి ఆసుపత్రిలో ఏమాత్రం లేదని ఒక డాక్టర్‌గా నాకు ఇక్కడ వస్తువులు చూశాక ఆవేదన కలిగిస్తుంది అన్నారు. నేను ఒక డాక్టర్‌గా నా మొదటి ప్రాధాన్యత నియోజకవర్గం పేద వర్గాలకు వైద్యవస్థ కల్పించడం నా బాధ్యత అన్నారు. ఎన్నికల







వసతుల కల్పన, సిబ్బంది నియామకాలపై శీతకన్ను, అంతు లేని అవినీతితో ప్రజారోగ్య రంగమే వెంటిలేటర్‌పై చేరిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడవన్నీ చక్కదిద్ది ప్రజల ఆరోగ్యాలకు భరోసా ఇవ్వడమే ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యతాంశంగా తీసుకుందన్నారు. అన్ని విభాగాల్లోకి వెళ్లి రోగులకు అందుతున్న సేవలు, వసతుల గురించి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులు, సిబ్బందితో మాట్లాడి ఆస్పత్రి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. విభాగాల వారీగా సమస్యలు, ఆస్పత్రికి కావాల్సిన పరికరాలు, సిబ్బంది, ఇతర వివరాలు హాస్పటల్‌లో ఉన్న డాక్టర్ సుమన్‌ని అడిగి తెలుసుకున్నారు. మార్చురి గది అవసరం అని డాక్టర్ చెప్పగా ఎస్టిమేషన్ వేపించి శాంక్షన్ చెపిస్తాను అన్నారు. డెలివరికి సంభందించిన ఏక్యూప్ మెంట్ మిషనరీ అడిగారు. ఆ మిషనరీ తానే స్వయంగా ట్రస్ట్ ద్వారా సమకూరుస్తానని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి హామీ ఇచ్చారు. హాస్పిటల్‌లో తాగునిటీ సమస్య ఉందని చెప్పగా ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ని త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. హాస్పిటల్ోని అన్నీ విభాగలు ప్రచారంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు దర్శి ఆసుపత్రి అభివృద్ధికి హామీ ఇచ్చారని తెలిపారు. ఆసుపత్రికి అవసరమైన వస్తువుల కల్పనకు అవసరమైన నిధులు మంజూరుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని, అదేవిధంగా జిల్లా మంత్రి డోలా వీరాంజనేయులుని, గొట్టిపాటి రవికుమార్‌ని అదేవిధంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ని కలిసి ఆసుపత్రి అభివృద్ధి చేసి ప్రజలందరికీ వైద్యం అందుబాటులోకి తేవడమే నా ధ్యేయమన్నారు. అక్కడి రోగులను అడిగి వారి బాధలను అక్కడ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి ఆవరణలో వస్తువులు, మార్చరీ రూమ్ ఏర్పాటు పరిసరాల పరిశుభ్రత శానిటరీ, మెరుగుదల మరుగుదొడ్ల క్లీనింగ్, గ్రినరీ ఇలా ఆసుపత్రిని సుందరంగా తీర్చిదిద్ది అన్ని రంగులతో దర్శి నియోజకవర్గ స్థాయి ఆసుపత్రిగా రూపుదిద్దుకునే విధంగా కృషి చేస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, కౌన్సిలర్‌లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాలలకు దాతల సహకారం అభినందనీయం



పామూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో విద్య ను అభ్యసిస్తున్న విద్యార్థులకు దాతలు నోటు పుస్తకాలు అందించడం అభినందనీయం అని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని తూర్పుకోడిగుడ్లపాడు పంచాయతీలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పుకోడిగుడ్లపాడు సర్పంచ్ దారపనేని కొండబాబు, టిడిపి మండల నాయకులు పువ్వాడి రామారావు, టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు, గ్రామ కమిటీ అధ్యక్షులు దారపనేని మాధవరావు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## నూతన ఎస్పీ దామోదర్‌ని కలిసిన ఎమ్మెల్యే బియన్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఏఆర్.దామోదర్‌ను సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ గురువారం మదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.

## అన్ని పత్రాలను సక్రమంగా ఉంచుకోవాలి

**ఎంవిఐ ఎండి రఫీ**



కందుకూరు,మేజర్‌న్యూస్: నెల్లూరు జిల్లా ఉప రవాణా కమిషనర్ బి చందర్ ఉత్తర్వుల మేరకు కందుకూరు మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ ఆఫీస్ పరిధిలో గల కందుకూరు, గుడ్లూరు, లింగసముద్రం, వలేటివారిపాలెం, ఉలవపాడు ఐదు మండలములలో టాక్స్ బకాయిలు ఉన్నటువంటి గూడ్స్ వాహనములు 562, ట్రాక్టర్ మరియు ట్రైలర్ పబ్లిక్ వాహనములు 602 మరియు మాక్సి క్యాబ్ లు 56 టాక్స్ బకాయిలు ఉన్నాయని కందుకూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి యం డి రఫీ తెలియచేశారు. కావునా ట్రాన్స్పోర్ట్ వాహనదారుల ప్రతి ఒక్కరు టాక్స్ బకాయిలను కట్టవలసిందిగా తెలిపారు. లేనిచో అట్టి వాహనాములకు తనిఖీలు నిర్వహించి సీజ్ చేయటం జరుగుతుందన్నారు. కావునా ట్రాన్స్పోర్ట్ వాహనములు గల వాహనదారులు తప్పనిసరిగా టాక్స్, ఫిట్నెస్ మరియు పర్మిట్ ఇన్సూరెన్సు, పొల్యూషన్ డ్రైవింగ్ లైసెన్స్ సరిఅయిన ధ్రువపత్రాలను చెల్లుబాటులో ఉండవలేనని తెలిపారు.

# ఎంపీ విజయసాయిరెడ్డిని అరెస్టు చేయాలి

## జర్నలిస్టులు నిరసన, ఆర్డీవోకి వినతి





కనిగిరి, మేజర్‌న్యూస్: రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి జర్నలిస్టులు, మీడియా సంస్థల యాజమాన్యాలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కనిగిరిలో గురువారం ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలను ధరించి జర్నలిస్టులు నిరసన ర్యాలీ చేపట్టారు. చర్చి సెంటర్లో మానవహారం చేపట్టిన జర్నలిస్టులు ధర్నా చేపట్టి ఎంపీ విజయసాయిరెడ్డి కి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీగా గాంధీ విగ్రహం వద్దకు చేరుకొని అక్కడ బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం కనిగిరి ఆర్డీవో పాలపర్తి జాన్ ఇర్విన్, ఎస్పై టీ త్యాగరాజుకు జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీ విజయసాయి రెడ్డి పై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని వినతి పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టులు మాట్లాడుతూ ఒక గౌరవప్రదమైన ఎంపీ స్థానంలో ఉన్న విజయసాయిరెడ్డి తన స్థాయి మరిచి జర్నలిస్టులు మీడియా సంస్థల యాజమాన్యాలపై విషం కక్కుతూ సభ్య సమాజం తలదించుకునే విధంగా బహిరంగంగా దుర్భాషలాడడం తగదన్నారు.ఇటువంటి వ్యక్తి ఎంపీగా ఉండడానికి అనర్హుడని అన్నారు. తక్షణం రాష్ట్రపతి కలగజేసుకొని విజయసాయిరెడ్డి రాజ్యసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, అదేవిధంగా పోలీసులు కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు షఫీ, తిరుమల, మస్తాన్ బాషా, మాకినేని నరసింహారావు, వేమ నరసింహారావు, నున్నా కృష్ణ, ఎంవి నారాయణరెడ్డి, పట్నం తిరుపతయ్య, ఖాదర్ బాషా, జి.బాల చెన్నారావు, బుజ్జి, ఎస్.గురవయ్య, మీరా మొహిద్దీన్, ధూళిపాళ్ల మల్లికార్జున, రంగారావు, రాధాకృష్ణమూర్తి, ప్రసాద్, బసవయ్య, వాసు, దానయ్య, ఎస్.కె నజీర్, పులి రాంబాబు, నాగరాజు, బి.భాస్కర్, జీవీఎన్ యాదవ్, జీవరత్నం,నాయబ్ రసూల్, చిట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర ధరల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

## కందిపప్పు, బియ్యం విక్రయాలు ప్రారంభించిన తహశీల్దార్, టిడిపి కూటమి నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి నాయకత్వంలో అధికారం చేపట్టిన తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం రాష్ట్రప్రజల ఆర్థిక సంక్షేమానికి నిత్యావసర ధరలు నియంత్రణకు ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు కూటమి నాయకులు అన్నారు. గురువారం స్థానిక బస్టాండు కూడలివద్ద యస్ యస్ ఆర్ కిరాణా దుకాణం వద్ద రాష్ట్రప్రభుత్వం సూచించిన ధరల ప్రకారం బియ్యం కందిపప్పు స్థానిక తహశీల్దార్ షేక్ నాగుల్ మీరా, నాయకులు స్థానికులకు అందజేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఆర్థికభారం కలగకుండా తక్కువ ధరలకు నాణ్యమైన నిత్యావసర వస్తువులు అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుని అందిస్తున్నట్లు అదేవిధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిత్యావసర వస్తువుల ధరలపై ప్రత్యేకదృష్టి పెట్టి మిల్లర్ల ప్రతినిధులు వ్యాపారవర్గాలతో సమావేశం నిర్వహించి మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిత్యావసర వస్తువులు అందించాలని సూచించినట్లు అంతేకాకుండా రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా గిట్టుబాటుధరకు చర్యలు తీసుకుని ప్రజలకు తక్కువధరకు అందిస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నదానికి ఉచితఇసుక, నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రణ నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగుల్ మీరా, బొమ్మనబోయిన వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి.మాలకొండయ్య, ఇండ్ల వెంకటసత్యం, బొబ్బూరి రమేష్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది, తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన ఎరువులు అందించాలి

**వ్యవసాయ శాఖ అధికారిణి పావని**



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు అందించాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి పి.పావని పేర్కొన్నారు. సంతనూతలపాడులోని పురుగు మందులు, ఎరువుల దుకాణాలను గురువారం మండల వ్యవసాయ శాఖ అధికారిణి పావని తనిఖీ చేసి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువులు, పురుగు మందులు నాణ్యత, సరైన ఎమ్మార్పీ రేటు కంటే అధికంగా రైతులకు విక్రయిం చరాదని దుకాణదారులను హెచ్చరించారు. సంతనూతలపాడులోని చంద్రా ఫర్టిలైజర్స్, భూమాత ఫెర్టిలైజర్స్ షాపులలో ఎరువులు, పురుగుమందులు శాంపిల్స్ తీసి వాటి నాణ్యత ప్రమాణాలను పరీక్షించే నిమిత్తం ల్యాబ్‌కి పంపించారు. అనంతరం మండలంలోని పేర్నమిట్ట, మంగమూరు గ్రామాలకు సంబంధించిన సి.హెచ్స్.సి యంత్ర పరికరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సుబ్బారెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## ఔషధ మొక్కలు ప్రతి ఇంటి ముందు పెంచాలి



వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక అక్కాయ పాలెం పంచాయతీ లక్ష్మీపురం గ్రామం నందు ప్రొటెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ ఔషద, సుగంధ మొక్కల బోర్డ్ విజయవాడ వారి సౌజన్యంతో నిర్వహించుచున్న నర్సరీనీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీఎస్ శర్మ సందర్శించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారి ఇండ్ల ముందు ఔషద మొక్కలు పెంచు కొని ఆరోగ్యంపై అవగాహన కల్గి ఉండాలని తెలిపారు. అలాగే ఈ వర్షా కాలంలో మాసుపత్రి, తులసి, రణపాల, శంకు పూలు మొక్కలు, మారేడు, వావిలి, సరస్వతి, వామ్ము, అవిశ, కాడ జముడు, ఉత్తరేణి, నల్లేరు, గన్నేరు, కొడిస, పాల, జల, బ్రాహ్మి తదితర మొక్కలు ఆసక్తి కలిగిన రైతులకు, పొదుపు మహిళలకు అందజేస్తామని తెలిపారు. అలాగే గుడి ప్రాంగణాలలో పెంచుకొనే దైవ వృక్షాలు కూడా దేవాలయాలకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి ఎస్.చంద్రా రెడ్డి, దేశాయి పేట పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాస రావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో వాటర్ ట్యాంకుల క్లోరినేషన్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలోని వాటర్ ట్యాంకులు అదేవిధంగా మండలంలోని చెర్లోపల్లి పంచాయతీలో వాటర్ ట్యాంకుల క్లోరినేషన్ మండల పరిషత్ ఇఒపీఆర్డీ సుందరరామయ్య అధ్వర్యంలో పంచాయతీ అధికారులు గురువారం చేపట్టారు. ఈసందర్భంగా వాటర్ ట్యాంకులను పరిశుభ్రంచేసి అనంతరం బ్లీచింగ్ చల్లించారు. అనంతరం ట్యాంకుల పరిసరాల వెంబడి చుట్టూఉన్న పిచ్చిమొక్కలు తొలగించారు. ఈ సందర్భంగా ఇఒపీఆర్డీ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో వాటర్ ట్యాంకులను క్లోరినేషన్ చేయడం జరుగుతుందని పరిశుభ్రం చేయడంవలన ఎటువంటి క్రిములు ఉండవని ప్రజలకు వ్యాధులబారి నుండి రక్షించుకునేందుకు దోహదపడుతుందని రాష్ట్రప్రభుత్వం శుభ్రత పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు అన్నారు. ఈ సందర్భంగా సిఎస్ పురంలోని వాటర్ ట్యాంకుల క్లోరినేషన్ పరిశీలించారు. అదేవిధంగా మండలంలో వీధిదీపాలను పరిశీలించి మరమ్మతులు చేపట్టినట్లు ఇఒపీఆర్డీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాంప్రసాద్, కోటేశ్వరరావు, సచివాలయాల సిబ్బంది, స్వచ్ఛభారత్ కార్మికులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి



అద్దంకి, మేజర్ న్యూస్: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా తనతోపాటు తన కుటుంబం కూడా సంతోషంగా ఉంటుందని సీనియర్ సివిల్ జడ్జి డి.నాగవెంకటలక్ష్మి అన్నారు. మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఉదయం అద్దంకి కోర్టు భవనముల సముదాయం నుంచి పాతబస్టాండ్, పురపాలక కార్యాలయం మీదుగా కోర్టు భవనముల సముదాయం వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాల విద్యార్థులు, న్యాయవాదులు, పోలీసు అకారులు, పారా లీగర్ వాలంటీర్లు హాజరయ్యారు. పాతబస్టాండ్ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు.అనంతరం సీనియర్ సివిల్ జడ్జి డి. నాగవెంకటలక్ష్మి మాట్లాడుతూ మానవ తప్పిదాల వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ఎంతోమంది హెల్మెట్ లేనందునే మృత్యువాతకు గురవుతున్నారన్నారు. మనకోసం కుటుంబసభ్యులంతా ఎదురు చూస్తున్నారన్న సంగతి ప్రతి చోదకుడు గుర్తుంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి జే సీత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్. ప్రియదర్శిని నూతక్కి పాల్గొన్నారు. అనంతరం వాహన చోదకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

## ఘనంగా మొహరం వేడుకలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని సోమవరపాడు గ్రామంలో ముత్తవల్లి కటకంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మొహరం పండుగ ఘనంగా నిర్వహించారు. తొలుత మేళ తాళాలతో, డప్పు వాయిద్యాలతో పీర్లను గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు పీర్లకు నీళ్లు పోసి, టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా మసీదు బజారు, పుల్లారావు హోటల్ బజార్ గ్రామంలోని అన్ని బజారులో కులమతాలకు అతీతంగా భక్తులు తమలపాకులు చల్లి తమ భక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో కులమతాలకు అతీతంగా భక్తులు పాల్గొన్నారు.

## ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్లు రాజీనామా

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మోటుపల్లి మరపుగుంట్ల గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు రాజీనామా చేసినట్లు ఎంపీడీవో సిహెచ్ రామచంద్రయ్య తెలిపారు. మరపుగుంట్ల గ్రామానికి చెందిన మేకల శ్రీనివాసులు మోటిపల్లి గ్రామానికి చెందిన మీ గురు ప్రకాష్ తమకు ఉన్న వ్యక్తిగత కారణాల రీత్యా తాము నిధులు నిర్వహించలేమని తమ రాజీనామాను ఆమోదించాల్సిందిగా పోస్ట్ ద్వారా రాజీనామా అందించారని ఆయన అన్నారు.



## కందిపప్పు విక్రయ కేంద్రం ప్రారంభం

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులోని గ్రామ చావిడికి ఎదురుగా కందిపప్పు వ్యక్రియ కేంద్రాన్ని స్థానిక తాసిల్దార్ మల్లికార్జున్ నాయుడు ఎంపీడీవో నరసింహారావులు గురువారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు పౌరసరఫరాల శాఖ ద్వారా ప్రభుత్వం ఏదైతే ధరను నిర్ణయించిందో ఆ ధరకే బియ్యం మరియు కందిపప్పు విక్రయించేలా కేంద్రాన్ని ప్రారంభించామని, వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. కిరాణా షాపుల్లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని ప్రభుత్వం గమనించి సామాన్యుల కోసం ప్రభుత్వం ద్వారానే ఒక విక్రయ కేంద్రాన్ని ప్రారంభించి, తద్వారా వీటిని పంపిణీ చేయించడం జరుగుతుందని, దీనిని ప్రజలు గమనించాలని తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీటీసీ సంజీవరెడ్డి ,పౌరసరఫరాల శాఖ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు పంట సాగు పత్రాలు పంపిణీ

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని యడవల్లి, దోర్నాల-3 రైతు సేవా కేంద్రం పరిధిలోని రైతులకు పంట సాగు దారు హక్కు పత్రాలపై రైతులకు మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ అవగాహన కల్పించి, కౌలు రైతులకు సిసిఆర్‌సి పత్రాలను పంపిణీ చేయడం జరిగింది. అలాగే వ్యవసాయ పథకాల గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విఆర్వో, విఎఎలు రైతులు పాల్గొన్నారు.

## ఏలూరివారిపాలెంలో లెప్రసి సర్వే ప్రారంభం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః డైరెక్టర్ ఆఫ్ హెల్త్, డాక్టరు.కె.పద్మావతి ఆదేశాల మేరకు చీమకుర్తి మండలంలోని ఏలూరివారి పాలెంలో లెప్రసీ సర్వేను ప్రారంభించటం జరిగింది. ఈ సర్వే జులై 18వ తేది నుండి ఆగష్టు 2వ తేది వరకు ఉంటుందని సి.హెచ్.ఓ.(కమ్యునిటీ హెల్త్ ఆఫీసర్) మాధవరావు తెలిపారు. ప్రతి ఒక్క అశా లెప్రసి సస్పెక్ట్స్‌ను గుర్తిం చేందుకు ప్రభుత్వం నుంచి వీడియో రావటం జరిగిందని, ప్రతి ఒక్కరు వీడియో చూసి లెప్రసి సస్పెక్ట్స్ గుర్తించాలని, ప్రతి అనుమానిత కేస్‌ను మెడికల్ ఆఫీసర్‌కు చేరేలా చూసుకోవాలని సి.హెచ్.ఓ.మాధవరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ వెంకట్రావు తదితరులు ఉన్నారు.



## వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: హైకోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ అమరావతి వారి ఆదేశాల మేరకు గిద్దలూరు మండల న్యాయ సేవాధికారసంస్థ వారి ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులు, వెనక కూర్చున్న వారికి హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణ రక్షణ కలిగించుకునే అవగాహన కొరకై ఈరోజు గిద్దలూరు కోర్టుల ప్రాంగణం నుండి గాంధీ బొమ్మ సెంటర్, పెద్ద కూరగాయల మార్కెట్ నుండి కుమ్మరంకట్ట సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏ.ఓంకార్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, చైర్మన్ మండల న్యాయ సేవాధికార సంస్థ గిద్దలూరు వారు ప్రసంగిస్తూ ద్విచక్ర వాహనం నడిపేవారు, వెనుక కూర్చున్న వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా ప్రయాణంలో రక్షణ పొందుతారని తెలియజేశారు. గిద్దలూరు పట్టణము నందు హైవే ఉండటం వలన ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుందని కనుక ద్విచక్ర వాహన దారులు, వెనుక కూర్చున్న వారు హెల్మెట్ ధరించి సురక్షితముగా వారి గమ్యాలకు చేరుకోవాలని ఆయన ఉద్ఘాటించారు. (హెల్మెట్ ధరించండి-ప్రాణాలను కాపాడుకోండి ) అనే నినాదంతో



ఈ ర్యాలీ నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో గిద్దలూరు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా ధానమ్మ, గిద్దలూరు స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ తోట శ్రీనివాసులు, గిద్దలూరు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పి.ఎన్. శేషశయనారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె ఉస్మాన్ షరీఫ్, సెక్రటరీ ఉదయగిరి మల్లికార్జున రావు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, గిద్దలూరు సీఐ సోమయ్య, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూదన్ రావు, పోలీస్ అధికారులు, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రిటైల్ దుకాణాలు ప్రారంభం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల్లోని స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న శ్రీ షణ్ముఖ గోవర్ధన్ ట్రేడర్స్ నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రైతు బజార్లు - పెద్ద సంస్థ గత రిటైల్ దుకాణాన్ని లాంఛనంగా ప్రారంభించిన పెద్ద దోర్నాల ఎమ్మార్వో ఎస్ఎం హమీద్,



ఎంపీడీవో నాసర్ రెడ్డి, రిటైల్ దుకాణం నందుకందిపప్పు కేవలం 160 రూపాయలకు, బియ్యం (స్టీమ్డ్ ) మొదటి రకం 49 రూపాయలు, బియ్యం రెండవ రకం 48 రూపాయలకు రిటైల్ దుకాణం నందు అందుబాటులో ఉన్నట్లు మండల ఎన్ఫోర్స్‌మెంట్ డిటి తిరుపతిరెడ్డి తెలియజేశారు. ఈ సదవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనిమండల తాసిల్దార్ ఎస్ .ఎం.హమీద్ కోరారు, ఈ కార్యక్రమంలో శ్రీ షణ్ముఖ గోవర్ధన ట్రేడర్స్ ప్రొప్రేటర్ పబ్బతి సుబ్బారావు, ఎంపీడీవో నాసర్ రెడ్డి, మండల రెవెన్యూ వీఆర్ఏలు సునీత, ఏడుకొండలు, కాశి ఈశ్వర్ రెడ్డి, ఆర్ఐ వెలుదండ నాగేశ్వరరావు, గ్రామపంచాయతీ సెక్రటరీ మోహన్ రావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు బీరువా, నోట్ బుక్స్ అందజేత

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి పట్టణ శివారు రాజీవ్ నగర్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో బీరువా, నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.నాతాని రవీంద్రుడి సౌజన్యంతో పదివేల విలువ చేసే ఐరన్



బీరువా, మరియు ప్రత్తిపాటి అభినవ్ పుట్టినరోజు సందర్భంగా వారి తాత తాళ్లూరి బాబురావు సౌజన్యంతో ఏడు వేల రూపాయల విలువ చేసే నోట్ పుస్తకాలు, పెన్నులు, బిస్కట్స్ పంపిణీ జరిగినది.రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యా శాఖాధికారి బి సుధాకరరావు పాల్గొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరి రామయ్య, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ చప్పిడి వీరయ్య, సెక్రటరీ చుండూరి మురళీసుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, రోటరీ పూర్వ అధ్యక్షులు చిన్ని మురళీ కృష్ణ, డాక్టర్ దేవపాలన, జ్యోతి చంద్రమౌళి, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, షేక్ మొహమ్మద్ రఫీ,నర్రా శ్రీలక్ష్మి, పువ్వాడ రామకోటేశ్వరరావు, ఊటుకూరు రామకోటేశ్వరరావు, గురుశేఖర్,కుంచాల శ్రీవిద్య, యోగా మాస్టర్ శేషారెడ్డి,విద్యా కమిటీ ఛైర్మన్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండి, తల్లితండ్రులను, గురువులను పెద్దవారిని గౌరవించాలని, మంచి అలవాట్లు నేర్చుకోవాలని, బాగా చదివి వృద్ధి లోకి రావాలని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం దాత తాళ్లూరి బాబురావుని, ఎంఈఓ.సుధాకరరావును రోటరీ సభ్యులు,పాఠశాల సిబ్బంది సన్మానించారు.తమ పాఠశాలకు బీరువా, పుస్తకాలు ఇచ్చినందుకు ప్రధానోపాధ్యాయులు కరి రామయ్య రోటరీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



## టీచ్‌టూల్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన డిప్యూటి డిఇఓ ప్రసాద్‌రావు

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో తొమ్మిది రోజుల టీచ్ టూల్ శిక్షణా కార్యక్రమంను ఉప విద్యాశాఖ అధికారి ఎం వి వి ప్రసాద్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ మూర్తి, కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఏడు మండలాల పరిధిలో ఉన్న ఎంపిక కాబడిన సిఆర్‌పిలు ,ఎస్‌జిటి లు, స్కూల్ అసిస్టెంట్లు, హెడ్మాస్టర్లు, కేజీబీవీ మరియు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మాస్టర్ ట్రైనీలుగా సుధాకర్, రవికుమార్, అమూల్య, పురుషోత్తం, హెడ్మాస్టర్ శ్రీనివాస్ రావు నిర్వహించారు. సిఆర్‌ఎంటిలు ప్రవీణ్ ,రమణారెడ్డి, శ్రీను, ప్రతిభ ,సీసీ రవితేజ ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు. ఉప విద్యాశాఖ అధికారి ఎం వి ప్రసాద్ రావు మాట్లాడుతూ ఇక్కడ శిక్షణ పొందిన ఉపాధ్యాయులు వారికి కేటాయించబడిన ఉపాధ్యాయుల పాఠ్యాంశాల పరిశీలన చేయవలసి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అందజేసిన మాడ్యూల్స్ బాగా వినియోగించుకోవాలని కోరారు . వలేటివారిపాలెం మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున మాట్లాడుతూ ఇక్కడ శిక్షణ సక్రమంగా తీసుకున్నట్లయితే వారి పరిశీలనలు తేలికగా చేయవచ్చని తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారి కే సుబ్బారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## ప్రధానోపాధ్యాయులు సమావేశం

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాలలోని మండల వనరుల కేంద్రం నందు దోర్నాల విద్యాశాఖ ప్రధానోపాధ్యాయులు సమావేశం మండల విద్యాశాఖ అధికారి బి.మస్తాన్ నాయక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంనకు యంఇఓ-2 కొండలరావు, హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హాజరు కావడం జరిగింది. సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ 5ప్లస్ అంగడివాడి సెంటర్లలో ఉన్న వారందరితో మాట్లాడుతూ ఫస్ట్ క్లాస్ న్యూ అడ్మిషన్స్ పాఠశాల స్థాయిలో పూర్తిగా జరగాలని ప్రతి పాఠశాలలో డోరొట్ కాకుండా విద్యార్థులు తల్లితండ్రులలో కమ్యూనికేషన్ చెయ్యాలని ప్రధానోపాధ్యాయులు సకాలంలో సిలబస్ పూర్తి చేస్తూ పాఠశాలలకు సంబంధించిన టిఎల్‌ఎం ఉపయోగించి యండియం మెనూ అమలు చేస్తూ వంట పాత్రలను పరిశుభ్రతతో విద్యార్థులకు వండించగలరని ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణ చేయాలని మాట్లాడటం జరిగింది. ఈ సమావేశంలో యంఇఓ-2 కొండలరావు మాట్లాడుతూ స్టూడెంట్ కిడ్స్ అన్ని పాఠశాలలకు అందించడం జరిగింది అన్నారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు అందించడం జరిగింది ఏమైనా అవసరం ఉంటే వెంటనే తీసుకొని వెళ్లవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## న్యాయ వాదులకు ఘన సన్మానం

అద్దంకి, మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా రోటరీ కార్యాలయంలో రోటరీ సభ్యులైన న్యాయవాదులు పి. ఉదయభాస్కర్, షేక్ మహమ్మద్ రఫీ , కొల్లి సురేంద్ర బాబు, ఏ జీ పి రమేష్ బాబు, చిన్ని మురళీ కృష్ణ, ఎం. గృహలక్ష్మి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది ఉదయభాస్కర్ మాట్లాడుతూ భారతదేశంలో సామాన్యుడికి కూడా న్యాయ వ్యవస్థ అందుబాటులో వున్నదని చట్టం దృష్టిలో అందరూ సమానమేనని, పౌరులు చట్టాలని గౌరవించి మెలగాలని పేర్కొన్నారు.తమను ఘనంగా సన్మానించిన రోటరీ కార్యవర్గానికి కృతజ్ఞతలు



తెలిపారు.కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య,కార్యదర్శి చుండూరి మురళీ సుధాకర్,ట్రాజరర్ మల్లాది శ్రీనివాసరావు, సభ్యులు ఉన్నారు.

## డొక్కా సీతమ్మ స్ఫూర్తితో జనసేన నిత్య అన్నదానం

### ఒంగోలులో మొబైల్ అన్నదాన క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎంపి మాగుంట, ఎమ్మెల్యేలు దామచర్ల, ఉగ్ర





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో జనసేన అధినేత, డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ ఆశయాలతో జనసేన ప్రకాశం జిల్లా ప్రచార కమిటీ కో-ఆర్డినేటర్ జడ బాల నాగేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఒంగోలులో నిత్య అన్నదాన మొబైల్ క్యాంటీన్‌కు శ్రీకారం చుట్టారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, కనిగిరి శాసన సభ్యులు ఉగ్ర నరసింహారెడ్డిలు పాల్గొని మొబైల్ అన్నదాన క్యాంటీన్‌ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో జనసేనాని నిత్య అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా జడా బాలనాగేంద్రం మాట్లాడుతూ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాలతో ఒంగోలులో నిత్య అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రతీ పేదవానికి కడుపు నింపాలనే ఉద్దేశ్యంతోనే మొబైల్ అన్నదాన క్యాంటీన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్పొరేటర్ మలగా రమేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, టిడిపి నాయకులు మంత్రి శ్రీను, ఘనశ్యాం, తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు రావుల పద్మజ, నగర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబును కలిసిన నూకసాని



ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుని ముఖ్య మంత్రి కార్యాలయంలో ప్రకాశం జిల్లా అధ్యక్షులు డా. నూకసాని బాలాజీ మర్యాద పూర్వకంగా కలిశారు. ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గంలోని పార్టీ విషయాలను, ప్రజల సమస్యలను సీఎంకి వివరించారు. పార్టీ అభివృద్ధికి మీ వంతు కృషి చేయాలని నూకసానికి చంద్రబాబు సూచించారు.





## మేము సైతం...

### అన్నా క్యాంటీన్లకు అపూర్వ స్పందన

### పేదవాని ఆకలితీర్చేందుకు అన్నీ వర్గాల నుండి ముందుకొస్తున్న దాతలు

### ఒంగోలులో క్యాంటీన్ల నిర్వాహణకు విరాళాలు వెల్లువ

### ఎమ్మెల్యే దామచర్లకు విరాళాలు అందిస్తున్న దాతలు





ఒంగోలు, మేజర్‌న్యూస్: దాతల సహకారంతో ఒంగోలు నగరంలో అన్నా క్యాంటీన్లు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ప్రస్తుతం సొంత నిధులతో ఒంగోలులో అన్నా క్యాంటీన్లు నడుపుతున్నారు. ఈ క్రమంలో మేము సైతం అంటూ అన్నీ వర్గాల ప్రజల నుండి దాతలు ముందుకొస్తున్నారు. విరాళాలు రూపంలో అన్నా క్యాంటీన్ల నిర్వాహణకు నగదును అందజేస్తున్నారు. ప్రస్తుతం ఒంగోలులో 4 క్యాంటీన్లు ఉండగా వాటి నిర్వాహణకు సంబంధించిన ఖర్చును ప్రతీ రోజు దాతృత్వం కల్గిన దాతలు ముందుకు వచ్చి బరాయిస్తున్నారు. గురువారం ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌కు పలువురు విరాళాలు అందజేశారు. నారాయణ విద్యాసంస్థల కరెస్పాండంట్ కొల్లా సౌజన్య వారి కుమార్తె శైలజ రూ.1,00,000లు, జంపాణి కృష్ణమోహన్ రూ.25వేలు, చేకూరి పూర్ణచంద్రరావు రూ.20వేలు, అగ్రికల్చర్ ఏవో పోతినేని వెంకట్రావు రూ 50 వేలు రూపాయాలు విరాళంగా అందజేశారు.

## ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరును అందించాలి:కలెక్టర్





కొండెపి, మేజర్‌న్యూస్: ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, కొండపి మండల కేంద్రంలో వున్న గ్రామీణ రక్షిత మంచినీటి పథకాన్ని పరిశీలించారు. 40 కోట్ల రూపాయలతో ఈత్రాగునీటి పథకంను చేపట్టడమైనదని, కొండపి మండల కేంద్రంతో పాటు 27 అవాస గ్రామాలకు ఈ పథకం ద్వారా త్రాగునీరు సరఫరా చేయడం జరుగుతుందని అధికారులు, కలెక్టర్‌కు వివరించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ త్రాగునీటి పథకంనకు సంబంధించిన రాపిడ్ శాండ్ ఫిల్టర్స్ యూనిట్‌ను, పంపు హౌస్‌ను, వాటర్ టెస్టింగ్ ల్యాబ్‌ను సంబంధిత రిజిష్టర్స్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు వాటర్ శాంపిల్స్‌ను టెస్ట్ చేస్తూ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం కొండపికు సంబంధించి చెత్త డంప్పింగ్ ప్రదేశాన్ని పరిశీలించారు. ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పారిశుద్ధ్య కార్యక్రమం పటిష్టంగా అమలు జరగాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మర్దన్ ఆలీ, తహశీల్దార్ కిరణ్ కుమార్, ఎంపిడిఓ నాగమణి, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా లక్కీ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం







### వివిధ విభాగాలను ప్రారంభించిన మంత్రి స్వామి, ఎంపి మాగుంట, ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్ విజయకుమార్

### సందడి చేసిన సినీ తారలు శ్రీలీల, సంయుక్త మీనన్





ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని కర్నూల్ రోడ్డులో నూతనంగా నెలకొల్పిన లక్కీ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం గురువారం అట్టహాసంగా జరిగింది. రాష్ట్ర మంత్రి డా. డోల బాలవీరాంజనేయస్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్, జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై వివిధ విభాగాలను ప్రారంభించారు. సినీ తారలు సినీ తారలు శ్రీలీల, సంయుక్త మీనన్‌లు సందడి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర మంత్రి బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా వ్యాపార వృత్తిలో కొనసాగుతున్న శ్రీను, రత్తయ్య, స్వామిలు అనతి కాలంలోనే 11వ బ్రాంచ్‌ని ఒంగోలులో ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామం అన్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని సంతనూతలపాడుకు చెందిన శ్రీను, రత్తయ్య, స్వామిను విశాఖపట్నంలో షాపింగ్ మాల్‌ను ప్రారంభించి 11వ షాపింగ్ మాల్‌ను సొంత జిల్లాలో ఏర్పాటు చేయడం శుభ సూచకమ న్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామ చర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ మధ్యతరగతి ప్రజల కు అందరికీ అందుబాటు ధరలలో నాణ్యమైన వస్త్రాలను అందించాలని కోరారు. గతంలో వివాహాది వేడుకలకు విజయవాడ, హైదరాబాద్, చెన్నై వంటి ప్రాంతాలకు జిల్లా వాసులు పోయేవారు అన్నారు. ప్రస్తుతం అటువంటి ఇబ్బందులు లేకుండా ఒంగోలులో వరుసగా షాపింగ్ మాల్‌లో ఏర్పడటం శుభ పరిణామం అన్నారు. షాపింగ్ మాల్ ద్వారా 300 మందికి ఉపాధి కల్పించడం గొప్ప విషయం అన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని సంతనూతలపాడుకు చెందిన మాల్ యాజమాన్యం షాపింగ్మాల్ ఏర్పాటు చేయటం ఆనందంగా ఉంద న్నారు. తక్కువ ధరలకే నాణ్యమైన సరుకులు అందించి వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి చెందాలని కోరారు. మాల్‌లో నియోజకవర్గంలోకి చెందిన నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని కోరారు.

ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, మాల్ యాజమాన్యం శ్రీను, రత్తయ్య, స్వామి, వారి కుటుంబ సభ్యులు,బంధువులు, పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజలు విరివిగా పాల్గొన్నారు. హీరోయిన్లను చూసేందుకు ప్రజలు ఎగబడ్డారు. దీంతో మాల్ పరిసర ప్రాంతం మొత్తం జనంతో సందడిగా మారింది.



## జనసేన సభ్యత్వ నమోదు ప్రారంభం

పామూరు, మేజర్‌న్యూస్: ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని శ్రీమదన వేణుగోపాల స్వామి దేవస్థానం వద్ద జనసేన నేతలు జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేటి నుంచి 28వ తేదీ వరకు జనసేన సభ్యత నమోదు కార్యక్రమం జరుగుతుందని సభ్యత్వ నమోదు కార్యక్రమంలో విరివిగా పాల్గొని సభ్యత నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జనసేన నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో సందాని బాషా, వెంగల శెట్టి బాబురావు, గుత్తి మహి రాయల్, వల్లం శెట్టి సుధాకర్, యన్.నరసింహారావు, నెట్టూరి ఏసురత్నం, దిండు రమేష్ ,పి.విష్ణు, పత్తి రమణయ్య, కోటి, వాసు తదితరులు పాల్గొన్నారు.

## యాచకుడిని ఢీ కొట్టిన బొలెరో వాహనం



చీరాల, మేజర్‌న్యూస్: యాచకుడుని బొలెరో వాహనంతో ఢీకొనడంతో కాలుభాగమంతా నుజ్జు నుజ్జు అయి తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆవరణంలో జరిగింది.అందిన వివరాల మేరకు వినుకొండ సమీపంలోని యేల్చూరు గ్రామానికి చెందిన కంచర్ల సుబ్బారావు అనే వృద్ధుడు గత రెండు సంవత్సరాలుగా చీరాల రైల్వే స్టేషన్, పరిసర ప్రాంతాలలో యాచిస్తు జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో అతడు సాయంత్రం సమయంలో రైల్వే స్టేషన్ ఆవరణంలోని పుట్పోర్టు వెనుక కూర్చుని భోజనం చేస్తున్నాడు.అయితే ఇంతలో ఓ బొలొరో వాహనం ఆకస్మాత్తుగా అతని కుడికాలుపైకి ఎక్కింది. ఈ సంఘటనలో అతని మోకాలు వరకు కండ పూర్తిగా ఊడిపోయి ఎముక బయటకు వచ్చింది.రక్తపు మడుగులో పడిన ఆ వృద్ధుడు పెద్దపెద్దగా కేకలు వేయడంతో సమీపంలో ఉన్న ప్రయాణికులు,ఇతర పాదాచారులు బొలొరో వాహనాన్ని నిలుదలచేసి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఒన్ టౌన్ ఏఎస్సై వెంకటేశ్వర్లు సంఘటన స్థలానికి చేరుకొని బొలెరో వాహన డ్రైవర్ని అదుపులోకి తీసుకొని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.దింతో సమాచారం అందుకున్న 108 వాహన సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత వృద్ధునికి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన చికిత్స నిమిత్తం వృద్ధుడుని ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆ యాచకుడి పరిస్థితి విషమంగా ఉంది.



## రైతు బజార్ దుకాణం ప్రారంభం

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని బస్టాండ్ ఆవరణంలో గల కొండయ్య దుకాణం వద్ద వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, పౌరసరఫరాల శాఖ వారి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ బెస్తవారిపేట మండల నాయకులు ఆధ్వర్యంలో రైతు బజార్ దుకాణం స్థానిక మండల అభివృద్ధి అధికారి పి పార్వతి దేవి ప్రారంభించారు. మండల అభివృద్ధి అధికారి పార్వతీదేవి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టినటువంటి ఈ కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. డిప్యూటీ తాసిల్దార్ అనిల్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల కోసం చేపట్టినటువంటి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సొరెడ్డి మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు పూనూరు భూపాల్ రెడ్డి, బీస్ అరుణ్ కుమార్, దూదేకుల సిద్దయ్య, క్లస్టర్ ఇంచార్జి ముప్పూరి రాము, భారతీయ జనతా పార్టీ నాయకుడు సంగమేశ్వర రావు, మండల రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులు పంటసాగు హక్కు పత్రం పొందాలి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హనుమంతపురం లింగంగుంట్ల గ్రామంలోని కౌలు రైతులకు పంటసగు హక్కు పత్రం రైతులకు రైతు అవగాహన సదస్సు కార్యక్రమంలో మండల తహసల్దార్ కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతులు ప్రభుత్వము అందిస్తున్న రాయితీలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని భూమి లేని వారు కౌలు భూమి అక్కుపత్రాన్ని తీసుకోవాలని అన్నారు. మన ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్, వీఆర్వోలు వీఆర్ఏలు, సచివాలయం సిబ్బంది టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు బికె రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షుడు బూసి రామకోటిరెడ్డి, మాజీ సర్పంచ్ కేతిరెడ్డి కొండారెడ్డి, బూత్ ఇన్చార్జి కేతిరెడ్డి నాగేంద్ర రెడ్డి, టీడీపీ నాయకులు కేతిరెడ్డి వెంకటేశ్వరెడ్డి, మినిగ నాగార్జున, అప్పిచర్ల వెలుగొండరెడ్డి, గుండ్లకుంట్ల ఖాజావలి, రపతాటి బలనారయణ,



పావులూరి శ్రీనివాసులు, దమ్ము సిద్దయ్య, కాటినేని గురవయ్య, కటినెని చెన్నయ్య, తోకల చిన్న బాలకాశయ్య, రమినేని శ్రీను, వెంకటేశ్వర్లు బోగ్యం కాశీ వెంకటేశ్వర్లు, కొల వెలుగొండయ్య పాల్గొన్నారు. నందనవనం గ్రామంలో అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.





# హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి

### – జూనియర్ సివిల్ జడ్జి వి శ్రీ ప్రత్యూష

పొదిలి,మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని జూనియర్ సివిల్ జడ్జి వి శ్రీ ప్రత్యూష అన్నారు. గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు పొదిలి మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.హెల్మెట్ పెట్టుకొని వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల్లో ప్రాణాలు రక్షించుకోవచ్చని చెప్పారు.ద్విచక్ర వాహనాలు నడిపే వారే కాక వెనుక కూర్చునే వారు కూడా తప్పని సరిగా హెల్మెట్ వాడాలన్నారు.చిన్న పిల్లలను ద్విచక్ర వాహనాలపై తీసుకెళ్ళే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అలేగే కారులు నడిపే వారు తప్పని సరిగా సీటుబెల్టు ధరించాలని కోరారు.పోలీసు వారు సూచించే ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు.అనంతరం వాహనదారులకు హెల్మెట్ పెట్టుకోవడం కలిగిలే ప్రయోజనాల పట్ల అవగాహన కలిగించారు.కార్యక్రమంలో సిఐ మల్లికార్జునరావు, ఎస్ఐ జి కోటయ్య,బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంవి రమణకిషోర్,న్యాయవాదులు షేక్ షబ్బీర్,ఎస్ఎం బాష,వెంకటేశ్వర్లు, నాయబ్‌రసూల్, పెద్దయ్య,సుజాత,గంగవరపు శ్రీనివాసులు , జ్ఞానకుమారి, వివేకానంద కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.





# సీజన్‌లో జబ్బులు రాక ముందే వ్యాక్సిన్ వేసి మూగజీవాల ప్రాణాలు కాపాడాలి

### – శాఖా పరమైన సమీక్షా సమావేశంలో జెడి బేబి రాణి

పొదిలి,మేజర్‌న్యూస్: సీజన్‌లో జబ్బులు రాకముందే వ్యాక్సిన్ వేసి మూగజీవాల ప్రాణాలు కాపాడాలని జిల్లా సంయుక్త సంచాలకులు కె బేబిరాణి అన్నారు.గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శాఖాపరమైన అంశాలపై మార్కాపురం డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా నాణ్యమైన వ్యాక్సిన్ అందిస్తుందని పశుపోషకులకు సీజనల్ వ్యాధుల పట్ల



అవగాహన కలిగించి వ్యాక్సిన్ వేయాలని సూచించారు. కార్యక్రమంలో డిడి డాక్టర్ యోగానందప్రసాద్, పొదిలి,మార్కాపురం, కనిగిరి, హెచ్ఎంపాడు, సిఎస్‌పురం, బేస్తవారిపేట,యర్రగొండపాలెం సహాయ సంచాలకులు డాక్టర్ పి వేణు,డాక్టర్ చిన్న బాబునాయక్,డాక్టర్ జి శ్రీనివాసరెడ్డి,డాక్టర్ అరుణ,డాక్టర్ రమేష్,డాక్టర్ వేణుగోపాల్,డాక్టర్ రమేష్,డాక్టర్ శ్రీరాములు,డివిజన్ పరిధిలోని పశువైద్యాధికారులు పాల్గొన్నారు.

## కర్ణాటక ఎంపీ మోహన్‌ను కలిసిన ఆకుపాటి



పామూరు, మేజర్‌న్యూస్: బెంగళూరు సెంట్రల్ ఎంపీగా నాలుగోసారి అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన ఎంపీ మోహన్‌ను టిడిపి యువ నాయ కులు పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. గురు వారం బెంగ ళూరులోని ఎంపీ నివాసంలో కలిసి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలి పారు. ఈ కార్యక్రమంలో సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా చైర్మన్ గాడి మహేంద్ర, జేఏసి కన్వీనర్ ధనశేఖర్, పెంచికల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## కుష్టు వ్యాధిపై ఇంటింటా సర్వే

పొదిలి, మేజర్‌న్యూస్ : స్థానిక ఒకటవ సచివాలయం పరిధిలోని తూర్పుపాలెంలో గురువారం కుష్టు వ్యాధి పై ప్రభుత్వ విద్యాధికారి శరత్ చంద్ర ఇంటింట సర్వే నిర్వహించారు. ఇంటింటా సర్వే 18వ తేదీ నుండి వచ్చేనెల రెండో తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సర్వేలో ఏఎన్ఎం విజయ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొలలపూడిలో 100 మందికి గుండె ఉచిత వైద్య పరీక్షలు



మార్టూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోనే కొలలపూడి విజయవాడ హెల్ప్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత గుండె పరీక్ష శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని సర్పంచ్ మోరపాకుల సతీష్ కుమార్ ప్రారంభించారు. 100 మంది ప్రజలను పరీక్షించి, 10 మందికి విజయవాడలో పరీక్షలకు మెరుగైన చికిత్స కు రావాలని వైద్యులు సాయి కుమార్ తెలిపారు. ఇన్నర్ వీల్ క్లబ్ కొలలపూడి అధ్యక్షురాలు కండిమల్ల నిర్మల, అరుణకుమారి, రాధ రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సెక్రెటరీ లక్ష్మీ, అంజనీ కుమారి తదితరులు విద్య శిబిరాన్ని పర్యవేక్షించారు.

## ఎంపీ విజయసాయిరెడ్డిని అరెస్ట్ చెయ్యాలి: వేల్పూరిశ్రీనివాసరావు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మహిళల జీవితాలను నాశనం చేస్తున్న ఎంపీ విజయసాయి రెడ్డిని వెంటే అరెస్ట్ చేయాల ని సౌత్ ఇండియన్ కాపు సంఘం ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు వ్రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు. శాంతి భర్త మదన్మోహన్ ఆరోపణలకు సమాధానం చెప్పకుండా,జర్నలిస్టులను బ్లాక్ మెయిల్ చేస్తున్న సమాజ ద్రోహి విజయసాయి రెడ్డి ఎంపీ సభ్యత్వం ను రద్దు చేయాలని లోక్‌సభ స్పీకర్ కు శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.పెద్దల సభలోసాయిరెడ్డి వంటి వ్యక్తి పనికిరారని,ఆయన వైఖరి సభ్య సమాజానికి సిగ్గుచేటని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## తిరుమలకు టీడీపీ కార్యకర్తలు పాదయాత్ర



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు అయితే తిరుమల వస్తామని మొక్కుకున్నారు. అందులో భాగంగా వేముల పంచాయతీ లోని కమ్మవారిపాలెం నుండి తిరుమలకు కాలి నడకన బయలు దేరారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి సందర్భంగా వేముల పంచాయితీలోని కమ్మవారి పాలెం నుండి తిరుమల తిరుపతి దేవస్థానం వరకు పాదయాత్రగా బయలు దేరారు. వారిని మార్గ మధ్యలోని దొండపాడు దగ్గర లలిత్ సాగర్ కలిసి సంఘీభావం తెలిపారు. ఆ గ్రామానికి చెందిన కాట్ల కోటేశ్వరరావు, తెలుగు యువత నాయకులు నాగినేని కృష్ణ, దామ రామారావు, దామా స్వామి శేఖర్, మామిలపల్లి శ్రీను, గరికపాటి వెంకటేశ్వర్లు, నిడమానూరు స్వంబాబు బయలు దేరి వెళ్లారు.

## జనసేన సభ్యత్వ నమోదు ప్రారంభం



టంగుటూరు, మేజర్‌న్యూస్: పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత నమోదు కార్యక్రమం టంగుటూరు మండలంలో ప్రారంభించడం జరిగినది. జనసైనికులు వీర మహిళలు జనసేన పార్టీ సానుభూతిపరులు ఈ సభ్యత్వం కార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కందుకూరు రాంబాబు, కార్యదర్శులు జి.రాము, విన్నకోట జనార్ధన్, నాగరాజు, నాగార్జున, రామారావు, గోపి, వెంకట్రావు, కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం - శిక్షార్హం

- రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు
- మోటారు వాహనాల సంబంధిత చట్టాలపై అవగాహన ర్యాలీ



రేపల్లే, మేజర్‌న్యూస్: హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం శిక్షారహం అని రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి టి వెంకటేశ్వర్లు అన్నారు .గురువారం రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మోటారు వాహనాల, సంబంధిత ,చట్టాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ మారిన చట్టాలకు అనుగుణంగా మోటార్ వాహనాలు నడిపే వ్యక్తులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించి ప్రయాణం చేస్తే ఎలాంటి ప్రమాదం ఉండదని, సురక్షితంగా ఇళ్లకు చేరవచ్చునని, హెల్మెట్ లేనప్పుడు తరచూ జరుగుతున్న ప్రమాదాలు మనం నిత్యం మీడియా ద్వారా చూస్తున్నామని ,అందువలన వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుకోవటం ఉత్తమమని ప్రమాదాలను నివారించవచ్చునని అన్నారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి రూప శ్రీ మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం వలన ప్రమాదాల నుండి క్షేమంగా సురక్షితంగా రక్షించబడతారని ,మోటార్ వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేనియెడల మారిన నూతన చట్టాల ప్రకారం వేయి రూపాయలు జరిమానా విధించబడుతుందని అన్నారు .హెల్మెట్ ధరించండి సురక్షితంగా గమ్యస్థానాలు చేరండి అంటూ నినాదాలు ఇస్తూ న్యాయస్థానం భవనం వద్ద నుండి ర్యాలీగా ప్రకాశం రోడ్డు ,కృష్ణ టాకీస్.రింగ్ రోడ్డు మీదుగా నెహ్రూ విగ్రహం సెంటర్ నుండి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులతో పాటు రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేవీ గోపాలరావు, ఉపాధ్యక్షులు భూషణం , పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ నజీర్ బేగ్, న్యాయవాదులు, సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు సిహెచ్ నాగమల్లేశ్వరరావు, ఆర్ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సీసీఆర్సీ కార్డులపై అవగాహన



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని గంగదేవిపల్లి పెద్దన్నపాలెం రైతు సేవా కేంద్రంలో సిసిఆర్‌సి కార్డులుపై మండల వ్యవసాయ అధికారి లక్ష్మీనారాయణ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట సాగు హక్కు చట్టం 2019 ప్రకారం కౌలుకు భూమి సాగు చేసుకునే ప్రతి రైతుకు సంవత్సరకాల పరిమితితో సిసిఆర్సి కార్డ్ ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఈ అవకాశాన్ని కౌలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్డు పొందడం వలన కవులు దారుడు పంట నమోదు చేయించుకోవడానికి ప్రకృతి వైపరీత్యాల వలన పంట నష్టం జరిగితే ఇన్పుట్ సబ్సిడీ పొందేందుకు పండిన పంటలను కొనుగోలు కేంద్రాల అమ్ముకునేందుకు ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్డు పొందేందుకు అర్హులైన వారు యజమాని ఆధార్ కార్డ్ పొలం 1బి రైతు ఆధార్ కార్డ్ పత్రాలు తీసుకొని సంబంధిత సచివాలయంలోని గ్రామ రెవెన్యూ అధికారినిసంప్రదించాలని తెలిపారు భూ యజమాని హక్కులకు భంగం కలగకుండా ప్రభుత్వం ఈ కార్డులను మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో శివ, విఎఎలు అరుణ, విన్ని బాబు, వీణ కుమారి, గ్రామ రైతులు, పెద్దన్నపాలెం సర్పంచ్ నిండాల మంగమ్మ పాల్గొన్నారు.

# తక్కువ ధరలకే బియ్యం, కందిపప్పు



దొనకొండ, మేజర్‌న్యూస్: నిత్యవసర వస్తువులు తక్కువ ధరలకు పేదలకు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తుందని కనిగిరి ఆర్డిఓ జాన్ నిర్వోణ్ అన్నారు. దొనకొండలోని స్త్రీ శక్తి భవనం నందు ఏర్పాటు చేసిన కౌంటర్‌ను ఆయన గురువారం ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగ మార్కెట్లో బియ్యం, కందిపప్పు ధరలు పెరుగుతున్నాయని ప్రత్యేక కౌంటర్లలో మేలైన నిత్యవసర సరుకులు విక్రయించడం జరుగుతుందన్నారు. వీటిని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నాగుల పాటి శివ కోటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి పులిమి రమణ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి కావటంతో ప్రజల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి తక్కువ ధరలకే నిత్యవసర వస్తువులు అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సుజాత, జడ్పిటిసి సుధాకర్, మన్నెం గాలయ్య, తోహిద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేత



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కలుజువ్వలపాడు పంచాయతీకి చెందిన లింగారెడ్డి కాలనీలో ఉన్న మండల ప్రాథమిక ప్రజా పరిషత్‌లోని విద్యార్థులకు కలుజువ్వలపాడు సచివాలయానికి చెందిన అగ్రికల్చర్ అసిస్టెంట్ తలసాని బుర్రయ్య విద్యార్థులకు తన సొంత ఖర్చుతో విద్యా సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్‌కె మౌలాలి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి విద్య విలువలు తెలుసుకొని, చక్కటి విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉద్యోగం సంపాదించు కొని జీవనం సాగిస్తున్న బొరయ్య విద్యార్థులు పట్ల చూపుతున్న ఆదరణ ప్రేమ, అనురాగాలకు ధన్యవాదాలు తెలిపారు. ఈయన అందజేసిన విద్యా సామాగ్రిని విద్యార్థులందరూ చక్కగా ఉపయోగించుకుని విద్యలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. దాత బొర్రయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మౌలాలి, ఉపాధ్యాయుడు షేక్షావలి, దాత తలసానీ బొర్రయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మ పేరట మొక్కలు నాటే కార్యక్రమం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చందోలుగ్రామంలో జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ నందు అమ్మ పేరిట మొక్క నాటే కార్యక్రమంలో భాగంగా గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు సమగ్ర శిక్ష బాపట్ల ఏ ఎస్ ఓ టి. శ్రీనివాసరావు విద్యార్థులు ఉపాధ్యాయులు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.వాటికి తల్లి పేరట సంరక్షించే బాధ్యతను విద్యార్థులకు అప్పజెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి కె. బుల్లెమ్మ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా : డాక్టర్ కడియాల



దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని గ్రామాలలో మౌలిక వసతుల కల్పన కృషి చేస్తానని టిడిపి నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ అన్నారు. మండలంలోని సామంతపూడిలో గురువారం లలిత్ సాగర్ పర్యటించారు. గ్రామంలోని సైడ్ డ్రైన్‌లు, రోడ్లును ఆయన పరిశీలించారు. త్వరలోనే నిధులు మంజూరు చేయించి గ్రామ అభివృద్ధి కృషి చేస్తానని తెలిపారు. ఆయన వెంట గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని కాశిరెడ్డి గిరిజన కాలనిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బురెడ్డి సుధాకర్ రెడ్డి కుమార్తె స్రగ్విత రెడ్డి జన్మదినం సంధర్భంగా గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలకలు, నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ముందుగా పుట్టిన రోజు కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, గుడ్ హెల్ప్ చైర్మన్ మండ్రు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పాప పుట్టినరోజు కార్యక్రమాన్ని ఆడంబ రంగా కాకుండా వాటికి అయ్యే ఖర్చు ను పేదలకు సహాయం చేయడం వల్ల వచ్చే ఆనందం గొప్పదని భావించి ఈ కార్యక్రమానికి పూనుకున్న స్రగ్విత రెడ్డి తల్లిదండ్రులైన బురెడ్డి సుధాకర్ రెడ్డి వెంకట మృదులను అభినందించారు. వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క రూ పేదలకు సహాయం చేయాలని కోరారు.

## మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావుకు ఘన సన్మానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోనీ మున్సిపల్ కార్యాలయంలో చిత్తూరు జిల్లా కుప్పంకు బదిలీపై వెళ్త న్న గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ ఉయ్యాల శ్రీనివా సరావును గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది మొదలైన వారు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలు



దొనకొండ, మేజర్‌న్యూస్: అన్ని మతాలకు అతీతంగ జరు పుకునే మొహరం పండుగ వేడుకలు మండలంలోని ఇం డ్ల చెరువు గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలు చూసేందుకు చుట్టుపక్క గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా గ్రామస్తులు పీర్లను పూలతో అందంగా అలం కరించి బొరుగులు పప్పులు, బెల్లం నైవేద్యంగా పెట్టి మొ క్కులు తీర్చుకున్నారు బుధవారం రాత్రి పెద్ద సరిగెత్తు గురు వారం నిలబడడంతో మొహరం వేడుకలు ముగిశాయి.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వరికూటి



చుండూరు,(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: చుండూరు మండలం పరిధిలోని చిన గాదెలవర్రు గ్రామానికి చెం దిన వైఎస్ఆర్సీపీ నాయకులు గాదెలవర్తి దాస్ కుమా రుడు సతీష్ వివాహ వేడుక సందర్భంగా గురువారం నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త వరికూటి అశోకబాబు ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు.ఈ వివాహ వేడుకలో అశోకబాబు పాల్గొని నూతన వధువు వరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో అశోక్ బాబు తో వేమూరు నియోజవర్గ పరిధిలోని వైఎస్ఆర్సీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న గ్రామస్తులు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం నూతన ఇసుక పాలసీ తీసుకొచ్చినా కూడా కొంతమంది ఇసుక అక్రమదారులు ఆగడాలు కొనసాగిస్తూనే ఉన్నారు. అదే క్రమంలో ఓ బిల్డర్ ఒంగోలులో భవన నిర్మాణ పనుల నిమిత్తమై తనకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయి అని కొంతకాలం నుంచి గుండ్లకమ్మ పరివాహ ప్రాంతం నుంచి ఇసుకను ఒంగోలు తరలిస్తూ ఉన్నారు. గురు వారం నాడు కూడా మండల పరిధిలోని ఇ నమనమె ళ్ళూరు గ్రామ గుండ్లకమ్మ పరివాహక ప్రాంతం నుంచి ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలించే క్రమంలో గ్రామస్తులు అడ్డుకోవడం జరిగింది. ఇసుక అక్రమ దారుడైనటువంటి బిల్డర్ గ్రామస్తులపై ఆగ్రహించి అసభ్య పదజాలాలతో దూషిస్తూ బెదిరింపులకు గురి చేసినట్లు సమాచారం. స్థానికుల సమాచారం మేరకు పోలీస్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లను స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించడమైనది. ఏ విధమైన అనుమతులు లేకుండా ఉంటే ట్రాక్టర్ యజమాని పైనను కేసు నమోదు జరిమానా విధించి నట్లు తహసిల్దార్ అనురాధ తెలిపారు.

# మైనర్లు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలి: సీనియర్ సివిల్ జడ్జి ఎం.సుధా

చీరాల, మేజర్‌న్యూస్: మైనర్లు వాహనాలు నడిపిన లేక మైనర్లకు వాహనాలు ఇచ్చి డ్రైవింగ్‌కు ప్రోత్సహించిన వారిపై చట్ట పరమైన చర్యలు ఉంటాయని సీనియర్ సివిల్ జడ్జ్, మండల న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ ఎం.సుధా అన్నారు. ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు గురువారం చీరాల మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో స్థానిక కోర్టు భవనముల సముదాయము వద్ద ఏర్పాటు చేయబడిన 1 కిలోమీటర్ ర్యాలీ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జి ఎం.సుధా హాజరై పచ్చ జెండా ఊపి ఈ ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్యాలీని ఉద్దేశించి ఆమె మాట్లాడు ప్రతి ఒక్క ద్విచక్ర వాహన చోదకుడు హెల్మెట్‌ని ఖచ్చితంగా ధరించాలని, తద్వారా ప్రమాద సమయంలో ప్రాణాపాయ స్థితి నుండి రక్షణ పొందడమే కాకుండా ప్రభుత్వం విధించే భారీ



జరిమానాల నుండి కూడా విముక్తి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. మారిన నూతన చట్టాలను అనుసరించి హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపే వారికి జరిమానాలు భారీగా ఉంటాయని, బైక్ రేసులు, ట్రిపుల్ రైడింగ్ ,డ్రంక్ అండ్ డ్రైవ్లు, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయటం, మైనర్లు డ్రైవింగ్ చేయటం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపటం, తదితర నేరాల నుండి యువత దూరంగా ఉండాలని హితవు పలికారు. అనంతరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.కె రెహనా మేడం మాట్లాడుతూ యువత చట్టానికి అనుగుణంగా ప్రవర్తిస్తూ క్రమశిక్షణతో మెలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్, ఎన్.శ్రీనివాసరావు, చీరాల బార్ అసోసి యేషన్ అధ్యక్షులు జి.రమేష్ బాబు, చీరాల మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ బి.రామకృష్ణారెడ్డి, టూ టౌన్ సిఐ సోమశేఖర్, బార్ అసోసియేషన్ మహిళా ప్రతినిధి జీకే ఈశ్వరి రెడ్డి, సోషల్ వర్కర్, పియల్‌వీలు యస్‌డి మతీన్, డి.ఇమ్మానుయేల్, యస్‌కె మహబూబ్ సుభాని, పిఎల్‌విలు యం.వినోద్, వై.కరుణ బాబు, జె.సాయి కృష్ణ, వన్ టౌన్ ట్రాఫిక్ ఏఎస్ఐ సిహెచ్ శ్రీనివాసరావు, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది, విజ్ఞాన భారతి, గౌతమి జూనియర్ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయినాథ- దత్తాత్రేయ స్వామి వార్ల గురు పౌర్ణమి వేడుకలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన పట్టిప్రోలు లోని శ్రీ సాయిబాబా ఆలయంలో ఈనెల 20,21 శ్రీ సాయినాథ దత్తాత్రేయ స్వామి వార్ల గురు పౌర్ణమి వేడుకలు జరుగుతాయని శ్రీ సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు గురువారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20వ తేదీ భట్టిప్రోలు అద్దేపల్లి గ్రామాలలో శ్రీ సాయినామ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తూ భిక్షాటన కార్యక్రమం జరుగుతుందన్నారు. 21వ తేదీ తెల్లవారుజామున 5 గంటలకు స్వామివారికి సుప్రభాతం,కాగడా హారతి,గం 7 లకు



స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం,అష్టోత్తర పూజలు నిర్వహించబడతాయన్నారు.ఈ పూజలో ముద్దుల కిరణ్ తేజ-రామలక్ష్మి కల్కి దంపతు లతో పాటు కామేపల్లి బాలాజీ సత్యకుమార్లు పాల్గొంటారని తెలిపారు.గం 12 లకు మధ్యాహ్న హారతి,అనంతరం నారాయణ సేవ(అన్న ప్రసాద వినియోగము) జరుగుతుందని రమేష్ బాబు తెలిపారు.శని ఆదివారాలలో జరిగే గురు పౌర్ణమి వేడుకలలో అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాల ఆకస్మిక తనిఖీ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: 2023-24 విద్యా టసంవత్సరానికి సంబంధించి మండలంలోని వెలుగువారి పాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠ శాల వార్షిక తనిఖీ కార్యక్రమం గురు వారం తాళ్లూరు మండల విద్యాశాఖ అధికారులు జీవి సుబ్బయ్య, సుధా కరరావుల ఆధ్వర్యంలో జరిగింది. పాఠ శాలలో ఉన్నటువంటి ఒకటి నుండి ఎనిమిది తరగతులకు సంబంధించి సదరు పాఠశాల ఉపాధ్యాయులచే మోడల్ లైసెన్స్ చెప్పించి అబ్జర్వేషన్స్ చేయించారు. పాఠశాల రికార్డులను, మధ్యాహ్న భోజన పథకంను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల విద్యాభివృద్ధి గురించి, పాఠశాల అభి వృద్ధి గురించి విద్యాశాఖ అధికారులు తమ సూచనలు ఉపాధ్యాయులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు కే.శ్రీనివా సరావుతో పాటు ఉపాధ్యాయులు, అబ్జర్వర్సు ఎమ్ఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత కార్యాలయంలో కొలువుకు దరఖాస్తు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత కార్యాలయం నందు పోస్టుల భర్తీ కొరకు అంగన్వాడి పోషణ్ 2.0 క్రింద కాంటాక్ట్ పద్ధతిన దిగువ తెలిపిన పోస్టుల భర్తీకిగాను అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించారు జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారి కే ఉమా. పోస్టుల వివరాలు ఇలా ఉన్నాయి డిస్టిక్ కో ఆర్డినేటర్ ఒకటి నెలకు 30000 జీతం, ప్రాజెక్ట్ అసిస్టెంట్ ఒకటి నెలకు 18000 జీతం, బ్లాక్ కోఆర్డినేటర్ నాలుగు (అమర్తలూరు, బాపట్ల, పల్లపట్ల, రేపల్లె) నెలకు 20000 జీతం. వయస్సు 1.07.2024 నాటికి 25 నుండి 40 వరకు ఉండాలని తెలిపారు. పోస్టులు కాంట్రాక్ట్ పద్ధతిన ఒక సంవత్సర కాలం అనగా (12 నెలలకు భర్తీ చేయబడును. డిస్టిక్ కోఆర్డినేటర్, ప్రాజెక్ట్ అసిస్టెంట్ పోస్టులకు రోస్టర్ విధానము వర్తించదని తెలిపారు.బ్లాక్ కోఆర్డినేటర్ 4 పోస్టులకు OC (W), SC(W), OC, BA(A) (W) రోస్టర్ పాయింట్లు కేటాయించడమైనది. అర్హత, నిర్ణయ ప్రమాణాలు తదితర పూర్తి వివరములు నిర్దేశిత దరఖాస్తు ఫారం కొరకు జిల్లా మహిళా, శిశు సంక్షేమ సాధికారత అధికారిని వారి కార్యాలయము, బాలసదనం, అగ్నిమాపక కార్యాలయం ప్రక్కన, బాపట్ల, బాపట్ల జిల్లా యందు లభ్యమగును.దరఖాస్తు చేయగోరు అభ్యర్థులు నిర్దేశిత దరఖాస్తు ఫారంను, అర్హతలకు సంబంధించిన అన్ని సర్టిఫికెట్ల నకల్లు ఎవరైనా గజిటెడ్ అధికారి వారిచే అటేస్టేషన్ చేయించి, వాటిని పూర్తి చేసిన దరఖాస్తుతో జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి వారి కార్యాలయము, C/O. బాలసదనం,అక్బర్ పేట, అగ్నిమాపక కార్యాలయం ప్రక్కన, బాపట్ల, బాపట్ల జిల్లా వారికి 03-08-2024 తేదిన సా. 5.00 గంటల లోపల అందునట్లుగా పంపవలయును. గడువు తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులు, అసంపూర్తిగా సమర్పించిన దరఖాస్తులను పరిగణనలోనికి తీసుకొనబడవు. అర్హత ప్రమాణాలనను సరించి కుదించబడిన జాబితాలోని అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేసి ఇంటర్వ్యూనకు పిలువబడుదురు.

నోట్: ఎటువంటి కారణములు తెలియబరచకనే ఈ ప్రకటన రద్దు పరచుటకు, మార్పులు చేయుటకు జిల్లా కలెక్టర్ వారికి పూర్తి అధికారములు కలవు.

## జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కు విశేష స్పందన

రేపల్లె, మేజర్‌న్యూస్: జనసేనాని, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు ప్రక్రి య గురువారం లాంఛనంగా ప్రారంభించినట్లు జనసే న పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదే వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాల యంలో పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ ఆధ్వ ర్యంలో పార్టీ సభ్యత్వాలకు యువత పోటెత్తారు. ఈ సందర్భంగా గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జనసేన పార్టీ నాలుగో విడత క్రియాశీల సభ్యత్వ నమో దు కార్యక్రమా నికి ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన రావడం శుభ పరిణామం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత సంవత్సరం 6.5 లక్షల సభ్యత్వాలు నమోదు చేశామని తెలిపారు. ప్రస్తుతం కొన్ని లక్షల మందిని పార్టీలోనికి ఆహ్వానించాల నే ఉద్దేశంతో క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామ న్నారు. పార్టీలో పనిచేస్తున్న కార్యకర్తలకు ఏదైనా అను కొని ప్రమాదం జరిగితే ఆ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి, ఆదుకోవాలనే సంకల్పంతో బీమా సౌకర్యాన్ని కల్పించిన ఏకైక పార్టీ జనసేన అన్నారు. పార్టీ సిద్ధాం తాలను, పవన్ కళ్యాణ్ ఆలోచన విధానాల పట్ల ప్రజలు ఆకర్షితులై సభ్యత్వ నమోదులో పాల్గొంటు న్నారని తెలిపారు. రాజకీయ నాయకుడంటే ప్రజలకు సేవలు అందించాలి కానీ, రాజకీయాలతో వ్యాపారం చేయకూడదనే నినాదంతో పవన్ కళ్యాణ్ పార్టీని స్థాపిం చారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల స్థితిగతులు, యువత భవిష్యత్తు మారాలనే ఆశయంతో గత ఎన్నికల్లో కూటమిని ఏర్పాటు చేయడంలో పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ప్రజల సంపద ప్రజలకే చెందాలనే లక్ష్యంతో దోపిడీకి అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. పంచాయతీ రాజ్, పర్యావరణం, గ్రామా ల అభివృద్ధికి పెద్దపీట వేసేందుకే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై శాఖలను ఎన్నుకున్నట్లు తెలిపారు. రేపల్లె ప్రాంతాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేం దుకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రత్యేక చర్యలు తీసుకుం టున్నట్లు చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను,



పాలనా విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవే స్తున్న మీడియా సోదరులకు మంచి చేయాలనే సంకల్పంతో జర్నలిస్టులకు ప్రత్యేకం గా పోస్టల్ శాఖ ద్వారా భీమా సౌకర్యాన్ని పార్టీల కతీత ంగా ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు రాజకీయాల ద్వారా మంచి చేయాలనే ఆలోచన ఉన్న ప్రతి ఒక్కరికి, జనసేన పార్టీ ఆహ్వానం పలుకుతుందని అన్నారు. క్రియాశీల సభ్యత్వ నమోదు కొరకు 9703 149 159 నంబర్ను సంప్రదించి ఇంటి వద్ద సేవలు పొందవచ్చు అని తెలి పారు. కార్యక్రమం లో రేపల్లె రూరల్ అధ్యక్షులు జానకి రామయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి సురేష్, నాయ కులు దేవగిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బజార్లో నిత్యవసర సరుకులు కొనాలి: తహశీల్దార్ కె.కిషోర్ రెడ్డి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేములపాడు గ్రామంలో రైతు బజారును ప్రారంభించిన తాసిల్దార్‌కె కిషోర్ రెడ్డి రైతు బజార్లో ప్రైవేటు మార్కెట్ల కంటే తక్కువగా ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్కరు బియ్యం, కందిపప్పును వేములపాడులోని స్పెషల్ కౌంటర్ దగ్గర తక్కువ ధరలకే నిత్య అవసర సరుకులు కొనుగోలు చేయాలని తెలియజేశారు. కందిపప్పు కిలో 180 నుంచి 160 రూపాయలకు, బిపిటి బియ్యం 56 రూపాయల నుంచి 49 రూపాయలకు, సోనా మసూరి 52 నుంచి 48 రూపాయలకు లభిస్తాయని రైతు బజార్లను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు రైతులు పాల్గొన్నారు.

## సరసమైన ధరలకే నిత్యవసర వస్తువులు: తహశీల్దార్ మధుబాబు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సరసమైన ధరలకే ముఖ్యమైన నిత్యవసర వస్తువులైన నాణ్యమైన బియ్యము, కందిపప్పు ప్రజలకు అందజేయడం జరుగుతుందని తాసిల్దారు మధుబాబు ఉన్నారు. మండలంలోని మారెళ్ళ గ్రామంలో నిత్యవసర వస్తువులను తాసిల్దార్ మధుబాబు ప్రారంభించారు. కందిపప్పు కేజీ రూ.160లు, బియ్యం 25 కేజీలు రూ.49లు, రెండో రకం 25 కేజీలు రూ.48లు చొప్పన వినియోగదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్.జనార్ధన్, టిడిపి సీనియర్ నాయకులు మట్ట సుబ్బారెడ్డి, ఎంపీటీసీ పాలపర్తి సుబ్బారావు, టిడిపి నాయకులు సత్యనారాయణ, హనుమంతరావు, సుబ్బా రావు, సురేష్, శ్రీను, కృష్ణ, మీరావలి తదితరులు పాల్గొన్నారు.

## భోజనం తయారీలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు: జిల్లా కలెక్టర్





బాపట్ల, మేజర్‌న్యూస్: మధ్యాహ్నం భోజనం తయారీలో నాణ్యతలోపిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హెచ్చరించారు.బాపట్ల మండలం కొండుబొట్లపాలెం, నందిరాజుతోట గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనం పథక అమలు తీరును ఆయన పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆయన ఆరా తీశారు. పాఠశాలలోని తరగతి గదులు, మరుగుదొడ్లు, వంటశాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వం పంపిణీ చేసిన పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, యూనిఫాం లు, కిట్లు తదితరమైనవి విద్యార్థులకు చేరాయా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యా బోధన, సౌకర్యాలు, మధ్యాహ్నం భోజనంలో మెనూ అమలు తీరుపై ఆరా తీశారు. విద్యార్థుల కొరకు వండిన భోజనాన్ని పరిశీలించడంతోపాటు, స్వయంగా విద్యార్థులతో కూర్చుని జిల్లా కలెక్టర్ భోజనాలను రుచి చూశారు. నాణ్యత పాటించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట ఆర్డీఓ జి రవీందర్, తహశీల్దార్ శ్రావణ్ కుమార్, తదితరులు ఉన్నారు.

# అధికారులకు జిల్లా కలెక్టర్ కీలక ఆదేశాలు



బాపట్ల, మేజర్‌న్యూస్: అధిక వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. అధిక వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ గురువారం వీక్షణ సమావేశం నిర్వహించారు. పశ్చిమ కృష్ణ డెల్టా నుంచి పంట కాలువలకు నీరు విడుదల చేయడం, వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరదలు వచ్చే అవకాశం ఉన్న లోతట్టు ప్రాంత గ్రామాలను అప్రమత్తం చేయాలని సూచించారు. ముందస్తు జాగ్రత్తలపై ఆయన పలు సూచనలు చేశారు. తదుపరి జిల్లా అధికారులతో కలెక్టర్ అత్యవసర సమావేశం అయ్యారు.వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి అన్నారు. లోతట్టు ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పంట కాలువలకు ఎగువ నుంచి నీరు విడుదల చేసినందున వరదలు వచ్చే ప్రమాదం ముందుగా పసిగట్టాలన్నారు. నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని, ఎదుర్కోవడానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా తాగునీరు సమస్య తలెత్తకుండా అధికారులు ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలన్నారు. పైపులైన్లు లీకేజీ లేకుండా చూడాలన్నారు. గ్రహాల మధ్య మురికి కుంటలలో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. అలాంటి కుంటలలో దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేయడం, దోమల నివారణ మందు పిచికారి చేయాలన్నారు. వర్షాలతో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వాటిని అరికట్టడానికి వైద్య బృందాలను సిద్ధం చేసుకోవాలన్నారు. అవసరమైన ఔషధాలను ఆయా మండలాలలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో ఉంచాలన్నారు. డెంగ్యూ, చికున్ గున్యా, మలేరియా డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలలో విస్తృతమైన అవగాహన కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఎస్ విజయమ్మ, డిపిఓ రవికుమార్, జల వనరుల శాఖ అధికారులు మురళీకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



మద్దిపాడు, మేజర్‌న్యూస్: పేద ప్రజలకు అందుబాటు ధరల్లో నిత్యవసర వస్తువులు ఇచ్చేందుకు ,రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు అన్ని మండల కేంద్రాలలో గురువారం కందిపప్పు, స్టీమ్ రైస్,రా రైస్ (పచ్చి బియ్యం), అందుబాటులో ఉంచారు. కందిపప్పు ప్రభుత్వం ధర 160 రూపాయలు, ప్రస్తుతం మార్కెట్ ధర 180 రూపాయలు, స్టీమ్ రైస్ 49 రూపాయలు, మార్కెట్ ధర 54 రూపాయలు, రా రైస్ 48 రూపాయలు, మార్కెట్ ధర 53 రూపాయలు, ప్రజలకు అందుబాటులో, పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ధరలు తగ్గించి అందుబాటులో ,ఉంచడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినందున మద్దిపాడు గ్రామంలో ఉదయభాస్కర్ రైస్ మిల్, మహిళా మార్ట్, పురాలశెట్టి బ్రహ్మయ్య షాపు, ఈ 3 కేంద్రాల్లో గురువారం మద్దిపాడు మండల తహసిల్దార్ అనురాధ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, డిప్యూటీ తాసిల్దార్ కృష్ణమోహన్, ఎఫ్ఐ శ్రీనివాసరావు, ఏఓ చుండూరు సుబ్బారావు, వీఆర్వో రమణ, కడియాల రఘుబాబు, మండవ గోపీచంద్, డీలర్ సుద్దపల్లి నరసింహారావు, చుంచు హరిబాబు, రెబ్బవరపు ప్రభాకర్ రావు, చింతల శ్రీనివాసరావు, దుద్దుకూరు డేవిడ్, రావి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పీర్లపండుగ



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మొహర్రం నెలను పురస్కరించుకుని మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో స్థానిక బస్టాండు సెంటర్ మసీదు సమీపంలో పీర్లపండుగను గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా పీర్లగదులను రంగులు విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. అనంతరం పీర్లను వివిధ రకాల వస్త్రాలు రంగురంగుల పూలతో అలంకరణచేసి అనంతరం తప్పెట్లు మేళతాళాలతో ప్రత్యేక ప్రార్థనలుచేసి నైవేద్యం సమర్పించి పీర్లను నిలిపారు. అనంతరం అగ్నిగుండంకు మంటలు వేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వ నమోదు విస్తృతంగా చేపట్టాలి



దర్శి, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా దర్శి జనసేన పార్టీ కార్యాలయం నందు దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గరికపాటి వెంకట్ ఆహ్వానం మేరకు విచ్చేసిన కనిగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వరికూటి నాగరాజుని శాలువాతో సత్కరించడం జరిగింది. ఆ తర్వాత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి పూర్తి స్థాయిలో నాయకులకు, కార్యకర్తలకు తెలియజేసి దర్శి నియోజకవర్గం గురించి రాష్ట్ర స్థాయిలో తెలిసే విధంగా సభ్యత్వాల భారీగా జరగాలిని వెంకట్ పార్టీ శ్రేణులను కోరారు. ముండ్లమూరు మండలం ఈదర గ్రామంలో ప్రమాదవశాస్తూ గాయపడిన తోట సుబ్బారావు అనే వ్యక్తికి దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గరికపాటి వెంకట్, వరికూటి నాగరాజు ప్రమాదభీమా చెక్కును అందజేసి మీకు అండగా జనసేన పార్టీ వుంటుందని భరోసానిచ్చారు. ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందిన జనసేన పార్టీ ప్రముఖ కార్యాకర్త షైక్ ఇర్షాద్ కుటుంబానికి జనసేన పార్టీ అండగా వుంటుందని తెలియజేసి, ఇర్షాద్ సతీమణికి ప్రభుత్వ రంగంలో ఉద్యోగం వచ్చే విధంగా చూస్తానని గరికపాటి వెంకట్ హామి ఇచ్చారు.

## జిల్లా ఎస్పీ దామోదర్‌ను కలిసిన మాధవరావు



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీగా నూతన బాధ్యతలు చేపట్టిన దామోదర్‌ను ఎస్సై కె మాధవరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ఎస్పీ దామోదర్ కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు.

## దొడ్డవరం గ్రామ సర్పంచ్ చెక్ పవర్ తాత్కాలికంగా నిలుపుదల

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొడ్డవరం గ్రామ సర్పంచ్ పూనూరి సుబ్బారావు చెక్ పవర్ ను వారం రోజులపాటు తాత్కాలికంగా నిలుపుదల చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారిణి టి.ఉషారాణి గురువారం నోటీసును జారీ చేశారు. గ్రామ పంచాయతీలోని నీటి పన్నులు వసూళ్లలో జరిగిన అవకతవకలపై వారం రోజుల్లో వివరణ ఇవ్వాలని సర్పంచ్ పూనూరి సుబ్బారావుకు ఆదేశాలు జారీ చేశారు. ఇకపై పంచాయతీ నుంచి ఎలాంటి లావాదేవీలు జరగాలన్న మద్దిపాడు ఈవోఆర్డీ అనుమతులు తప్పనిసరిగా ఉండాలన్నారు.

### కౌలుదారులకు సీసీఆర్సి కార్డులు ఇవ్వడం వల్ల
# ఆందోళన చెందాల్సిన అవసరం లేదు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: కౌలుదారులకు సిసిఆర్సి కార్డు మంజూరు చేయడం వల్ల భూ యజమానులు ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదని మండల వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి అన్నారు. గురువారం రాజుపాలెంలోని రైతు సేవ కేంద్రంలో రెవెన్యూ వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏవో మోహన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ వ్యవసాయ, సిబ్బంది రైతులకు పంట సాగు హక్కుదారు పత్రాలపై సిసిఆర్సి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. కార్డ్ గురించి పలు విషయాలు వివరించారు. భూ యజమానులు కూడా కౌలు రైతులకు సిసిఆర్సి మంజూరు చేయడం వలన ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, కౌలు రైతులకు భూమి మీద ఎలాంటి హక్కులు ఉండవని కేవలం పండించే పంట మీద మాత్రమే హక్కు ఉంటుందని, ఆ పంటకి ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ పథకాలు పొందడానికి మాత్రమే అని తెలియజేశారు. గ్రామ స్థాయి గ్రామ రెవెన్యూ అధికారులు వివిఏలు ముందుగా నిజమైన కౌలు రైతులను గుర్తించాలని తరువాత కార్డ్ మంజూరు చేసి తద్వారా సంబంధిత సర్వీస్ బ్యాంక్ వారికి కూడా ఈ లిస్ట్ అందజేసి అర్హత మేరకు ప్రతి ఒక్కరికీ పంట ఋణాలు కూడా ఇప్పించాలని మండల వ్యవసాయాధికారి తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాలను జూలై మాసం ఆఖరు లోపు పూర్తి చేయాలని కోరారు. కౌలు కార్డు ఉపయోగించి పంటల బీమా, పంటనష్టం, అన్నదాత సుఖీభవ, రాయితీపై విత్తనాలు మొదలగునవి పొందవచ్చు.

## మక్కెన థామస్ 71వ సారి రక్తదానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎంఎంఆర్ ఫౌండేషన్ అధినేత మక్కెన థామస్ 71వసారి రక్తదానం చేశారు. గురువారం ఒంగోలులోని రిమ్స్ హాస్పి టల్‌లో నాగమణి అనే మహిళకి డెలివరి నిమిత్తం అత్యవసరంగా రక్తం కావల్సి వచ్చింది. వారి బంధువు నాగార్జున అనే వ్యక్తి ద్వారా విషయం తెలిసిన మక్కెన థామస్ హుటాహుటిన రిమ్స్ వైద్యశాలకు వెళ్లి రక్తం ఇచ్చారు. అత్యవసర పరిస్థితులలో సకాలంలో స్వచ్ఛందంగా వచ్చి రక్త దానం చేసిన థామస్‌కి వారి బంధువులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.

## స్థానిక రెవెన్యూ కార్యాలయాన్ని సందర్శించిన జెసి

సంతమాగులూరు మేజర్ న్యూస్: బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ సుబ్బా రావు గురువారం సంతమాగులూరు మండల రెవెన్యూ కార్యాలయం సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గోపాపురం గ్రామంలో 10 78 ఎకరాలలో గతంలో సుమారు 200 ఎకరాలు టిడిపి ప్రభుత్వ హయాంలో పంపిణి చేశారని ప్రస్తుతం మిగిలిన భూమిని అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని భూమిపై ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్య నారాయణ రెడ్డి స్థానిక తాసిల్దార్ ప్రశాంతి తదితర అధికారులు పాల్గొన్నారు

## మొహరం పండుగకు మాజీ మంత్రి శిద్దా విరాళం



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ముస్లిం సోదరులకు మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు విరాళం అందచేశారు. ప్రతి యేటా మొహరం సందర్భంగా మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు విరాళం అందచేస్తూ ఉంటారు అందులో భాగంగా 20 వేల రూపాయలను అందచేశారు. ఆ నగదును శిద్దా కార్యాలయం ప్రతినిధి మండాది సుబ్బారావు గురువారం ముస్లిం సోదరులకు అందచేశారు.

## స్వరూప్‌ను పరామర్శించిన దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగరంలోని 47వ డివిజన్ నందు తెలుగు యువత నాయకులు ముండ్లమూరి స్వరూప్‌ని పరామర్శించారు. గురువారం ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దామచర్ల వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

# వర్షాకాలంలో జాగ్రత్తలు పాటించండి

- విద్యుత్ ప్రమాదాల నుండి సురక్షితంగా ఉండండి
- విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీరు జి. సత్యనారాయణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: వర్షకాలంలో ప్రజలు విద్యుత్ వాడే క్రమంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కెవి జి. సత్యనారాయణ సూచించారు. జాగ్రత్తలు తీసుకోవడం వలన విద్యుత్ ప్రమాదాల నుండి సురక్షితులు అవుతారని గురువారం మీడియా ద్వారా పేర్కొన్నారు. విద్యుత్ సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు తెలిపారు. వచ్చే 4 రోజుల పాటు సిబ్బంది ఎవరికి సెలవలు లేవు, అని అందరూ వారి వారి ప్రధాన కార్యాలయంలోనే ప్రజలకు అందుబాటులో ఉండాలి అని ఆదేశాలు ఇచ్చారు. అలాగే రైతులకు, గృహిణులకు, ప్రజలకు ఈ క్రింది సూచనలు పాటించమని ఒక విజ్ఞప్తి చేశారు.

**జాగ్రత్తలు పాటించండి...**

1. వర్షాలు, గాలులు ఎక్కువగా వస్తున్నప్పుడు లేదా నీటి నిలువ ఎక్కువగా ఉన్న చోట కరెంటు స్తంభాలను తాకరాదు

2. రైతులందరూ వారి విద్యుత్ మోటార్ల దగ్గర జాగ్రత్తగా వుండవలసిందిగా కోరుతున్నాము ముఖ్యంగా స్టార్టర్లు వాడేటప్పుడు జాగ్రత్త వహించాలని కోరారు.

3.ప్రజలు ఎవరు వర్షం , గాలులు వచ్చే సమయంలో కరెంటు తీగల క్రింద గాని కరెంటు స్థంబాలు దగ్గర గాని నిలబడి ఉండరాదు.

4. ఎక్కడైనా కరెంటు లైన్లు తెగి పడిన ,స్తంభాలు విరిగి పడిన వెంటనే 1912కి ఫోన్ చేసి తెలపాలని, సంబంధిత లైను మెన్‌కి గాని సంబంధిత సబ్ స్టేషన్‌కి గాని క్రింద తెలిపిన కంట్రోల్ రూమ్‌కి గాని వెంటనే తెలియ పరచవలెను అని కోరారు.

5.తడిచేతులతో గృహోపకరణాలను వాడరాదని కోరారు.

6.గృహిణులు అందరూ తడి బట్టలను ముఖ్యంగా సిల్క్ వస్తువులు జి వైర్ మీద వేయకుండా ఉండాలి నీ అభ్యర్థించారు.

7.భారీవర్షాలు కారణముగా ఏర్పడు ఎటు వంటి విద్యుత్ సమస్యల పైన మీ దగ్గరలోని సబ్ స్టేషన్‌కు గాని కంట్రోల్ రూమ్ 1912కి గాని తెలియజేయాలి







## మర్యాదపూర్వక కలయిక

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా ఎస్పీ కార్యాలయం నందు జిల్లా నూతన ఎస్పీగా నియమితులైన ఎ.ఆర్ దామోదర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన కనిగిరి శాసనసభ్యులు డా ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య.

## గైస్! ఇవన్నీ వారానికి ఒకసారైనా తినండి ..! లేకపోతే ప్రమాదం ఎక్కువ ...

పురుషుల శరీర కూర్పు మరియు వారి మానసిక స్థితి చాలా తేడా ఉంటుంది. ఇది ప్రతి మనిషికి భిన్నంగా ఉంటుంది. పురుషులు తమ రోజువారీ పనులను మరియు ఇంటి జీవితంలో సంతోషంగా ఉండటానికి ఆహారాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. కానీ, ఇప్పుడు మనం తినే ఆహారాలన్నీ మన శరీరానికి బలాన్ని చేకూరుస్తాయా ..? అని అడిగితే, సమాధానం లేదు. పురుషులు శరీరానికి ఎక్కువ శక్తినిచ్చే ఆహారాన్ని తీసుకుంటేనే శరీరంలో సమతుల్య రక్త ప్రవాహం ఉంటుంది మరియు స్పెర్మ్ యొక్క కార్యాచరణ ఎక్కువగా ఉంటుంది. లేకపోతే అవి మన జీవితమంతా నాశనం కావచ్చు. మగవారికి సమస్యలు ఉండకూడదనుకుంటే వారానికి ఒకసారైనా ఈ 11 ఆహారాలు తినండి. మెంతులు ఈ మెంతులు పురుషుల వివిధ సమస్యలను పరిష్కరించే శక్తిని కలిగి ఉంటాయి. దీనిలోని పొటాషియం రక్త ప్రవాహాన్ని నియంత్రిస్తుంది మరియు స్పెర్మ్‌ను ఆరోగ్యంగా ఉంచుతుంది. అందువల్ల, వారానికి ఒకసారైనా మీ ఆహారంలో మెంతులు చేర్చండి. చిక్‌పీస్ ఇలాంటి ఆహారాల గురించి చాలా మంది మర్చిపోయారు. కానీ, ఇది పురుషులకు చాలా ముఖ్యమైన ఆహారాలలో ఒకటి. వీటిలో ప్రోటీన్ మరియు ఫైబర్ అధికంగా ఉంటాయి. కాబట్టి శరీర పెరుగుదల సజావుగా ఉంటుంది. పురుషులు వారానికి ఒకసారైనా చిక్‌పీస్ తినాలి. గ్రీన్ టీ యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఈ గ్రీన్ టీని పురుషులు వారానికి ఒకసారైనా తాగాలి. ఈ గ్రీన్ టీ జననేంద్రియాలకు వచ్చే నష్టాన్ని సరిచేయడానికి సహాయపడుతుంది. అలాగే, మీరు దీన్ని రోజూ తాగితే, మీకు చాలా రెట్లు ప్రయోజనం ఉంటుంది. క్యారెట్లు ఈ క్యారెట్ పురుషులకు మంచి స్నేహితుడిగా పరిగణించబడుతుంది. అంగస్తంభన మరియు స్పెర్మ్ దెబ్బతినడం వంటి సమస్యలను వారానికి ఒకసారి తినడం ద్వారా పరిష్కరించవచ్చు. క్యారెట్‌కు క్యాన్సర్‌ను నివారించే సామర్థ్యం కూడా ఉంది. ఎరుపు మాంసం పురుషులు సాధారణంగా ఇలాంటి ఎర్ర మాంసాన్ని తినడం వల్ల ప్రయోజనం పొందుతారని అధ్యయనాలు చెబుతున్నాయి. జింక్, ఐరన్, ప్రోటీన్ మొదలైనవి అధికంగా ఉండటం వల్ల పురుషుల శరీరానికి ఎక్కువ బలం లభిస్తుంది. అందువల్ల, మేక, గొడ్డు మాంసం మొదలైన మాంసాన్ని వారానికి 1 సమయం తీసుకోవచ్చు. డార్క్ చాక్లెట్ చాలా మంది పిల్లలు చాక్లెట్‌ను పిల్లలు మాత్రమే తినగలిగే ఆహారంగా చూస్తారు. అయితే, ఇది పురుషులకు ప్రధానమైన ఆహారం. ఎటువంటి సమ్మేళనం లేని చాక్లెట్ తినడం వల్ల పురుషులలో రక్త ప్రవాహం మరియు ఒత్తిడిని కాపాడుకోవచ్చు. అరటి ప్రపంచంలో అత్యధిక పొటాషియం అధికంగా ఉండే ఆహారాలలో అరటిపండు ఒకటి. పురుషులు దీన్ని తప్పక తినాలి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి మరియు వివాహాన్ని మరింత శక్తివంతం చేస్తాయి. చిక్కుళ్ళు రకాలు కేవలం బియ్యాన్ని పురుషుల ఆహారంలో చేర్చడం మంచిది కాదు. అందువల్ల, చిక్కుళ్ళు చేర్చడం తప్పనిసరి. ఇవి బరువు తగ్గడానికి మరియు పురుషులను ఆరోగ్యంగా ఉంచడానికి మీకు సహాయపడతాయి. టమాటో రసం టొమాటోస్‌లో లైకోపీన్ అనే ప్రధాన పదార్థం ఉంటుంది, దీనిని రసంగా తయారు చేసి వారానికి ఒకసారి తాగవచ్చు. అదనంగా ఇది క్లోమం, పెద్దప్రేగు మరియు ప్రోస్టేట్ క్యాన్సర్‌ను నివారించడంలో సహాయపడుతుంది. అవోకాడో ఈ అవోకాడో పండు పురుషుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. చెడు కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నందున దీన్ని వారానికి ఒకసారైనా తినడం మంచిది. ఈ పండు అధిక రక్తపోటును తగ్గిస్తుంది. కోజి బెర్రీ ఈ ఆహార పదార్థం అనేక వేల సంవత్సరాలుగా బాగా ప్రాచుర్యం పొందింది. దీనిపై చేసిన పరిశోధనలో కొన్ని గొప్ప సమాచారం లభించింది. అంటే వారానికి ఒకసారైనా కోజి బెర్రీ తినే పురుషులు జననేంద్రియ క్యాన్సర్ నుంచి బయటపడవచ్చు.

